# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 2 | సంచిక : 281 | గురువారం | 06 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in


## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం బీజేపీ కైవసం..



**కరీంనగర్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**

కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాగా, కరీంనగర్ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ వశం అయ్యాయి. మరోవైపు అంజిరెడ్డి విజయంపై ఎన్నికల అధికారులు మరికాసేపట్లో ప్రకటన చేయనున్నారు.కాగా, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య పోరు నువ్వా, నేనా? అన్నట్లు సాగింది. రెండ్రోజులుగా సాగుతున్న కౌంటింగ్‌తో నేడు విజేత ఎవరనేది తేలిపోయింది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. ఇదే జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్నీ సొంతం.. ■ మిగతా 4లో..

# 400 అమ్మకానికి ఎకరాలు?

- హైదరాబాద్ గచ్చిబౌలిలో 400 ఎకరాల సర్కార్ భూమిని వేలం
- సంక్షేమ పథకాల అమలు, ఇతర ఇవసరాల కోసం... ప్రభుత్వం రూ. 20,000 కోట్లకు పైగా సేకరించాలని భావిస్తోంది.?
- గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25(ఖ) వద్ద ఉన్న 400 ఎకరాల స్థలంలో 'మాస్టర్ ప్లాన్ లేఅవుట్'ను అభివృద్ధి చేయాలి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. హైదరాబాద్ గచ్చిబౌలిలో 400 ఎకరాల సర్కార్ భూమిని వేలం వేయాలని భావిస్తోంది. శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలి గ్రామం పరిధిలో ఈ భూమి ఉండగా.. టీజీఐఐసీకి ద్వారా విక్రయించేందుకు ప్రయత్ని స్తుంది. సంక్షేమ పథకాల అమలు, ఇతర ఇవసరాల కోసం డబ్బు సమీకరణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అంతర్జాతీయ స్థాయి లేఔట్‌ను అభివృద్ధి చేసి.. వేలం ద్వారా భూములను విక్రయింంచేందుకు కన్సల్టెంట్ నియామకానికి టెండర్లు పిలిచింది. ఈ నెల 15 వరకు బిడ్ల దాఖలుకు గడువిచ్చారు. డిసెంబర్ 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రాగా.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మొదటి భూ వేలం ఇదే కానుంది. ఈ వేలం ద్వారా ప్రభుత్వం రూ. 20,000 కోట్లకుపైగా సేకరించాలని భావిస్తోంది. కంచ గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25(ఖ) వద్ద ఉన్న 400 ఎకరాల స్థలంలో 'మాస్టర్ ప్లాన్ లేఅవుట్'ను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. ఈ భూమిని అభివృద్ధి చేసి దశల వారీగా విక్రయించనున్నారు. అత్యంత ఖరీదైన వెస్ట్ జోన్ పరిధిలో, ఐటీ కంపెనీలకు అతి సమీపంలోని ఈ భూమి ఉంది. హైటెక్ సిటీ నుంచి 7-8 కి.మీ, పంజాగుట్ట క్రాస్‌రోడ్స్ నుండి 15-18 కి.మీ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి 22 కి.మీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి దాదాపు 33 కి.మీ దూరంలో ఈ స్థలం ఉంది. అక్కడి లేఔట్లలో గజానికి గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు పలికే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తుంది.

ఎకరాల్లో అయితే ఎకరం రూ. 50 కోట్లు పలుకుతుందని అంచనా.లేఔట్ మాస్టర్ ప్లాన్ తయారీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, వేలం ద్వారా ప్లాట్ల విక్రయాలు తదితర కార్యక్రమాల నిర్వహణ కోసం తాజాగా.. రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్‌ని ఆహ్వానించారు. క్వాలిటీ కమ్ కాస్ట్ బేస్డ్ సెలక్షన్ (క్యూసీబీఎస్) పద్ధతిలో బిడ్డర్‌ను ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కాగా, భూమలు వేలం ద్వారా వచ్చే రూ.20 వేల కోట్లను రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సహా ఇతర పథకాల కోసం వెచ్చించనున్నట్లు తెలిసింది.




## రైతులకు అన్యాయం చేయొద్దు..

- భూములు అమ్మే ప్రసక్తే లేదు..
- బీఆర్ఎస్ పై బురద జల్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- కల్లులేని కబోదుల్లగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది
- బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతిని సాధించిన్నాం..
- తెలంగాణను కాంగ్రెస్ 14 నెలల పాలనలో తిరోగమనం బాట..

**సిద్దిపేట జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**



బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రంగనాయక సాగర్‌లోకి నీటిని విడుదల చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. చిన్న కోడూరు మండలం, చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్ట్‌ను హరీష్ రావు బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డుతూ.. సిద్దిపేట నియోజకవర్గంలో 50 వేల ఎకరాల్లో పంట సాగు అవుతుందని, తన కోరిక మేరకు ఒక్క టీఎంసీ నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారన్నారు. గత ప్రభుత్వం (బీఆర్ఎస్) చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచి పెట్టాలని చూస్తోందని, ఎస్ఆర్ఎస్పీ నీరు తగ్గినా కూడా కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశామని హరీష్ రావు చెప్పారు. మేడిగడ్డలోని ఒక్క బ్లాక్‌లోని ఒక పిల్లర్ మాత్రమే కుంగితే బీఆర్ఎస్ పై బురద జల్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ రైతులకు అన్యా యం చేయవద్దని కోరారు. కల్లులేని కబోదుల్లగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం తెలంగాణకు వరప్రదయిని అని.. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరవాలని హరీష్ రావు సూచించారు. కాగా ప్రభుత్వ భూముల అమ్మకానికి కాంగ్రెస్ సర్కార్ పన్నాగం వేసిందని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. భూములు అమ్మే ప్రసక్తే లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఇంచు భూమిని కూడా అమ్మబోమని ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి.. ఇప్పుడు రూ. వేల కోట్ల విలువైన భూములను వేలం వేసేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియామకానికి గత నెల 28న టెండర్లు పిలవడం సర్కారు దిగజారుడు తనానికి పరాకాష్ఠ అన్నారు. తెలంగాణ దేశానికి రోల్‌మోడల్ అయిందని టెండర్ నోట్‌లో ప్రస్తావించారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతిని సాధించిన తెలంగాణను కాంగ్రెస్ 14 నెలల పాలనలో తిరోగమనం బాట పట్టించారని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా హరీశ్‌రావు విమర్శించారు.

## కాళేశ్వరంపై కుట్రలు చేసింది

**రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**



అసమర్థ కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్య చేసుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామానికి చెందిన రైతు స్వర్గీయ జెల్ల దేవయ్య కుటుంబసభ్యులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధైర్యం చెప్పారు. కాళేశ్వరంపై కుట్రలు చేసి రాష్ట్రాన్ని కరువు కోరల్లోకి నెట్టి ఆకుపచ్చని తెలంగాణను హస్తం ఆగం చేసింది. కాంగ్రెస్ పాలనలో చేను తడిపేందుకు చెలిమ నీళ్లు దిక్కయింది. బిందు సేద్యం పోయి చివరికి బిందె సేద్యం చేసే పరిస్థితి తీసుకు వచ్చింది అని కేటీఆర్ విమర్శించారు. సాగునీళ్లు లేక, సాగు కొనసాగించలేక, అప్పుల పాలై ఆందోళనకు గురై అన్నదాతలకు ఆత్మహత్యలతో వెనకటి రోజులు తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కేటీఆర్ మండిపడ్డారు. జలధారలు పారిన నేలలో కర్షకుల కన్నీటి ధారలు పారుతుంటే చూసి తట్టుకోలేక, అన్నదాతకు అండగా బాధిత కుటుంబాలకు భరోసాగా నేనున్నానని కేటీఆర్ అభయం ఇచ్చారు

## అలా జరక్కపోతే నేను తప్పుకుంటా

**పాట్నా, తెలంగాణ ముచ్చట్లు :**



బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నితీష్ కుమార్ తిరిగి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలపై ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్ సంచలన జోస్యం చెప్పారు నితీష్ కుమార్ వరుసగా ఐదోసారి ముఖ్యమంత్రి అయ్యే అవకాశమే లేదన్నారు. ఆయన ఏ కూటమిలో ఉన్నప్పటికీ ఆయనకు సీఎం అయ్యే అవకాశాలు ఉండవని, ఎన్డీయేతో కలిసి పోటీ చేసి ఎన్నికలు ముగిసాక మళ్లీ కూటమి మారే అవకాశాలుంటాయని చెప్పారు. ఏ కూటమిలో ఉన్నా ఆయన సీఎం కావడానికి ప్రజలు అంగీకరించరని చెప్పారు.నవంబర్ ఎన్నికల తర్వాత నితీష్ కుమార్ కాకుండా వేరేవాళ్లు సీఎం అవుతారని పీకే కుండబద్ధలు కొట్టారు. "నేను రాసి ఇస్తా. నేను చెప్పింది జరక్కపోతే నా సొంత రాజకీయ ప్రచారం నుంచి తప్పుకుంటా" అని మీడియాతో మాట్లాడుతూ ఆయన అన్నారు. ఎన్నికల తర్వాత ఎన్డీయే అధికారంలోకి వస్తే నితీష్ ముఖ్యమంత్రిగా ఐదేళ్లు ఉంటారని ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ, హెూం మంత్రి అమిత్‌షా ప్రకటించాలని పీకే సవాలు చేశారు. ఒకవేళ అలా చేస్తే ఆ పార్టీ (బీజేపీ) సీట్లు గెలువడం



### ఇంటర్మీడియట్ విద్యార్థులకు
## ఆల్ ది బెస్ట్!

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బుధ వారం నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పరీక్షలు రాయ నున్న విద్యార్థినీ, విద్యార్థులకు బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఆల్ ది బెస్ట్ చెప్పారు. కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసమే విజయానికి మూలాధారమని, ప్రశాంతంగా చదివి ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. మంచి ఫలితాలు సాధించి తల్లి దండ్రులకు, గురువులకు గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ ఓటమికి రేవంత్ రెడ్డినే కారణం

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఓటమికి రేవంత్ రెడ్డినే కారణం
- కాంగ్రెస్‌పై వ్యతిరేకత ఎందుకొచ్చిందో రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలి
- రేవంత్ రెడ్డి పరోక్షంగా బీజేపీ పార్టీకి సపోర్ట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీని ఖతం
- కులగణన సర్వే తప్పు అని నేను నిరూపిస్తా, చర్చకు సిద్ధమా..?
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు..



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీకి పునాది వేసింది తానే అని మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఇందుకు కారణం రేవంత్ రెడ్డినే అని ఆరోపించారు. రేవంత్ విధానాల వల్ల ప్రజలు విసిగిపోతు న్నారని మల్లన్న పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి పరోక్షంగా బీజేపీ పార్టీకి సపోర్ట్ చేస్తూ కాంగ్రెస్ పార్టీని ఖతం చేస్తున్నాడు. రేవంత్ రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు, రేవంత్ రెడ్డి సిట్టింగ్ మల్కాజ్‌గిరి రెండు సీట్లల్లో కావాలని కాంగ్రెస్ పార్టీని ఓడించాడు. ఒక వేళ రేవంత్ రెడ్డి బలంగా ప్రచారం చేసి ఉంటే.. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రాకపోయేది అని పేర్కొన్నారు. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఎందుకొచ్చిందో రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఇటీవల జరిగిన టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఓటమికి రేవంత్ రెడ్డినే కారణమని ఎమ్మెల్సీ మల్లన్న ఆరోపించారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలిచిందన్నారు. ఒక పని చేస్తే తరతరాలు మన పేరు గుర్తుండాలి.. రేవంత్ రెడ్డి పని చేస్తే తోటి మంత్రులే ఆయన పేరు మర్చిపోతున్నారు అని తీన్మార్ మల్లన్న విమర్శించారు. రేవంత్ రెడ్డి విలన్ కాబట్టే విలన్ అని అంటున్నారు అని మల్లన్న చెప్పారు. నువ్వు చేసిన కులగణన సర్వే తప్పు అని నేను నిరూపిస్తా, చర్చకు సిద్ధమా..? అని రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న సవాల్ విసిరారు.

### మహిళా భవనాన్ని ఈ నెలాఖరులోగా
## పూర్తి చేయాలి..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



తెలంగాణ రాష్ట్రాన్ని ఒక విజన్ అంటూ లేకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదన్నారు. కేవలం ఫ్లెక్సీలకే వాటిని పరిమితం చేసి ప్రచారం చేసుకుం టున్నారని ఆమె ఆరోపించారు. మంగళవారం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని హుడా కాంప్లెక్స్‌లో పర్యటించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి దృష్ట్యా మంచినీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్ సమస్యలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, తక్షణమే సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. హుడా కాంప్లెక్స్‌లో పార్కు నిర్వహణ సరిగాలేదని, ఆకతాయిలు, పోకిరీలు పార్కులోకి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా భవనాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆమె.. ■ మిగతా 4లో..

# ప్రధానికి తమిళనాడు అఖిలపక్షం వినతి



**చెన్నై, తెలంగాణ ముచ్చట్లు :**
నియోజక వర్గాల పునర్విభజనను 1971 జనాబా లెక్కల ప్రకారం 2026 నుంచి వచ్చే 30 ఏళ్లు వర్తించేలా చేపట్టాలని, ఈ మేరకు పార్లమెంటులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇవ్వాలని కోరుతూ తమిళనాడు అఖిల పక్ష సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధ్యక్షతన ఈ అఖిల పక్ష సమావేశం బుధవారంనాడు జరిగింది. నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఈ అఖిల పక్ష సమావేశానికి 64 పార్టీలను ఆహ్వానించగా, 58 పార్టీలు (ఆర్గనైజేషన్లతో సహా) హాజరయ్యాయి. బీజేపీ, తమిళ మానిల కాంగ్రెస్, పుదియ తమిళగం, పుదియ నీది కట్చి, నామ్ తమిళర్ కట్చి పార్టీలు సమావేశానికి గైర్హాజరయ్యాయి.జనాభా ఆధారంగా డీలిమిటేషన్ వల్ల భారతదేశ సమాఖ్య వ్యవస్థకు, తమిళనాడు, ఇతర దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యానికి తీవ్ర ముప్పు కలుగుతుందని, ఈ చర్యను అఖిల పక్ష సమావేశం ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తోందని ఆ తీర్మానం పేర్కొంది. దేశ సంక్షేమం దృష్ట్యా కుటుంబ నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గడం ఎంతమాత్రం సమంజసం కాదని స్పష్టం చేసింది.

అన్ని రాష్ట్రాల్లో కుటుంబ నియం త్రణను ప్రోత్సహించేలా అప్పటి ప్రధాని 2000లో ఒక హామీ ఇచ్చారని, పార్లమె ంటరీ నియోజకవర్గాల పునర్విజన విభజన 1971 జనాభా లెక్కల ఆధారంగా ఉంటుం దనే హామీ ఇచ్చారని, ఇదే తరహా డ్రాఫ్ట్‌ను 2026 నుంచి రాబోయే 30 ఏళ్ల వరకూ వర్తించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హామీ ఇవ్వాలని ఆ తీర్మానం కోరింది. "పార్లమెంటులో ఎంపీల ప్రాతినిధ్యం పెంచాలనుకుంటే 1971 జనాభాలెక్కల ఆధారంగా అన్ని దక్షిణాది రాష్ట్రాలకు వర్తించేలా రాజ్యాంగంలో మార్పులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్నికి అఖిలపక్షం విజ్ఞప్తి చేస్తోంది" అని ఆ తీర్మానం పేర్కొంది. డీలిమిటేషన్‌కు తమిళనాడు వ్యతిరేకం కాదని, అయితే డీలిమిటేషన్ ప్రక్రియ గత 50 ఏళ్లుగా సాంఘిక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రానికి శిక్ష కాకూడదని తీర్మానం పేర్కొంది. డీలిమిటేషన్ ప్రక్రియపై తమ డిమాండ్లు, నిరసనలు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తమిళనాడు ఎంపీలు, దక్షిణాది రాష్ట్రాల ఎంపీలతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలని, ఆయా పార్టీలను లాంఛనంగా ఆహ్వానించాలని అఖిలపక్ష సమావేశం నిర్ణయించినట్టు అ తీర్మానం పేర్కొంది.



# రాహుల్‌గాంధీకి రూ.200 ఫైన్

**లక్నో, తెలంగాణ ముచ్చట్లు :**
లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీకి లక్నో కోర్టు రూ.200 జరిమానా విధించింది. స్వాతంత్ర్య సమరయోధుడు వీర సావర్కర్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో విచారణకు రాహుల్ గైర్హాజర్ కావడంతో కోర్టు సీరియస్ అయింది. ఆయనకు జరిమానా విధిస్తూ ఏప్రిల్ 14న తదుపరి విచారణకు తప్పని సరిగా హాజరుకావాలని ఆదేశించింది.ఈ కేసు విచారణకు రాహుల్ గాంధీ బుధవారంనాడు హాజరు కావాల్సి ఉండగా, వ్యక్తిగత హాజరునించి ఆయనను మినహాయించాలని రాహుల్ తరఫు లాయర్ కోర్టును కోరారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ ముందస్తు షెడ్యూల్ ప్రకారం విదేశీ ప్రతినిధులతో సమావేశం కావాల్సి ఉందని, ఆ కారణంగా విచారణకు హాజరుకాలేరని కోర్టుకు విన్నవించారు. అయితే, కోర్టు ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. హాజరుకానుందుకు రూ.200 జరిమానా విధిస్తూ, ఏప్రిల్ 14న కచ్చితంగా తమ మందుహాజరు కావాలని ఆదేశించింది. మహారాష్ట్రలోని అకోలాలో కొద్దికాలం క్రితం జరిగిన మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, బ్రిటిష్ వారికి సావర్కర్ లేఖ రాశారని, తన చర్యలకు క్షమాపణ చెప్పారని, తద్వారా మహాత్మాగాంధీ, ఇతర స్వాతంత్ర్య యోధుల పోరాటాన్ని నీరుగార్చారని అన్నారు. ఆయన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. సావర్కర్‌ను కించపరచేలా రాహుల్ వ్యాఖ్యలు చేశారంటూ న్యాయవాది నృపేంద్ర పాండే కేసు వేశారు. వీరసావర్కర్‌ను ఆంగ్లేయుల సర్వెంట్‌గా, పెన్షనర్‌గా రాహుల్ పేర్కొన్నారని, తన వ్యాఖ్యల ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల వారసత్వాన్ని ఆయన తక్కువ చేసి మాట్లాడారని, సమాజంలో విభజలను ప్రోత్సహించారని ఆరోపించారు. ఈ క్రమంలో సీఆర్‌పీసీ సెక్షన్ 156(3) కింద పాండే దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరపాలని కోర్టు ఆదేశాలిచ్చింది. ఇన్‌స్పెక్టర్ ర్యాంకు అధికారితో విచారణ జరిపించాలని హజ్రత్ గంజ్ పోలీస్ స్టేషన్‌కు ఆదేశాలు జారీ చేసింది. తాజాగా కేసు విచారణ చేపట్టిన కోర్టు రాహుల్ గైర్హాజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తదుపరి విచారణకు హాజరుకాకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని స్పష్టం చేసింది.



# మళ్లీ వార్తల్లోకి బోఫోర్స్ కేసు..!

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**
బోఫోర్స్ ముడుపుల కుంభకోణం దర్యాప్తు పునఃప్రారంభించేందుకు సీబీఐ రంగం సిద్ధం చేసింది. బోఫోర్స్ లంచం కుంభకోణం దర్యాప్తులో ఇది కొత్త మలుపు కానుంది. ఈ కుంభకోణంలో కీలక సమాచారం సేకరించేందుకు సీబీఐ అమెరికన్ ప్రైవేట్ ఇన్వెస్టిగేటర్ మైఖేల్ హెర్ష్‌మన్‌ను గతంలోనే అభ్యర్థించగా అతడు సానుకూలంగా స్పందించాడు. అనంతరం దీనికి సంబంధించి సీబీఐ అమెరికా అధికారులకు పలుమార్లు లేఖలు పంపినా స్పందన రాలేదు. తాజాగా, మైఖేల్ హెర్ష్‌మన్ నుంచి సాక్ష్యం సేకరించేందుకు కీలక ముందడుగు పడింది. ఇటీవల భారత హోంశాఖ నుంచి అమెరికాకు న్యాయపరమైన అభ్యర్థన లేఖ (లెటర్ రొటేటరీ) పంపేందుకు సీబీఐకి అనుమతి లభించింది. 1980ల నాటి బోఫోర్స్ కుంభకోణం అప్పట్లో దేశంలో అతిపెద్ద సంచలనం. తరచూ దేశ రాజకీయాల్లో వినిపిస్తూనే ఉంటుంది. 39 సంవత్సరాల క్రితం జరిగిన ఈ దర్యాప్తు ఏళ్ల తరబడి నత్తనడకన సాగుతూనే ఉంది. అయితే, తాజాగా ఈ కేసు మళ్లీ వార్తల్లోకెక్కింది. 2017లో ఫెయిర్‌ఫాక్స్ గ్రూప్ చీఫ్ మైఖేల్ హెర్ష్‌మన్ భారతదేశాన్ని సందర్శించినపుడు బోఫోర్స్ కుంభకోణంపై కీలక సమాచారం వెల్లడించారు. విదేశాల్లోని భారతీయులు కరెన్సీ నియంత్రణ చట్టాలను ఉల్లంఘించడంతో.. మనీలాండరింగ్ కేసును దర్యాప్తు చేయడానికి 1986లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తనను నియమించిందని మైఖేల్ హెర్ష్‌మన్ పేర్కొన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుంభకోణం దర్యాప్తును పక్కదారి పట్టించిందని.. బోఫోర్స్ కేసుకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని సీబీఐతో పంచుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మైఖేల్ హెర్ష్‌మన్ ఆరోపణల ఆధారంగా సీబీఐ తిరిగి ఈ కేసు దర్యాప్తు చేపట్టింది.బోఫోర్స్ కుంభకోణం 1980లలో వెలుగులోకి వచ్చింది. ఆ సమయంలో కేంద్రంలో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నారు. ఈ కుంభకోణం బయటపడిన తర్వాత రాజకీయంగా తీవ్ర కలకలం చెలరేగింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం స్వీడిష్ కంపెనీ బోఫోర్స్‌తో 400 155 ఎం.ఎం. హొవిట్జర్ తుపాకుల కోసం రూ.1,437 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో రూ.64 కోట్ల లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కుంభకోణం రూ.64 కోట్లు అయితే దర్యాప్తుకే రూ.250 కోట్లు ఖర్చు చేసింది కేంద్ర దర్యాప్తు సంస్థ. అయినా, ఈ కేసులో లంచాలు చెల్లించినట్లు నిరూపించలేకపోవడంతో.. 2004లో ఢిల్లీ హైకోర్టు తన తీర్పులలో ఒకదానిలో బోఫోర్స్ కేసులో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని నిర్దోషిగా ప్రకటించింది. ఈ ఒప్పందంలో మధ్యవర్తి ఒట్టావియో క్వాట్రోచీని కూడా 2011లో కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. 2018లో సీబీఐ ఈ తీర్పులను సుప్రీంలో సవాల్ చేయగా తిరస్కరించింది. కాగా, అజయ్ అగర్వాల్ అనే న్యాయవాది 2005లో వేసిన పిటిషన్‌పై దర్యాప్తు సాగుతూ ఉంది.

# అబూ అజ్మీని యూపీ పంపండి.. గట్టి ట్రీట్‌మెంట్ ఇస్తాం

**లక్నో, తెలంగాణ ముచ్చట్లు :**
మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్‌ను పొగుడుతూ వివాదంలో చిక్కుకున్న సమజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే అబు అజ్మిపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మండిపడ్డారు. డాక్టర్ రామ్ మనోహర్ లోహియా కంటే ఔరంగజేబే సమాజ్‌వాది పార్టీకి ఆరాధ్యదైవం అయ్యాడని విమర్శించారు. అబు అజ్మీని పార్టీ నుంచి ఎందుకు తొలగించలేదని సమాజ్‌వాదీ పార్టీని ఆయన నిలదీశారు.ఏ వ్యక్తి పేరు చెప్పి (లోహియా) రాజకీయాలు నడుపుతున్నారో ఆయన సిద్ధాంతాలకు సమజ్‌వాదీ పార్టీ దూరమైందని, ఇప్పుడు లోహియా కంటే ఔరంగబేజే ఆ పార్టీకి ఎక్కువయ్యాడని యోగి ఆదిత్యనాథ్ యూపీ అసెంబ్లీలో మాట్లాడుతూ విమర్శించారు. "ఆయనను (అబూ అజ్మీ)ఎస్‌పీ నుంచి తొలగించండి. యూపీకి పంపండి. ఆయనకు మేము ట్రీట్‌మెంట్ ఇస్తాం. ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసత్వాన్ని కించపరచి, ఔరంగబేబును దేవుడిగా భావిస్తున్న వ్యక్తికి మన దేశంలో నివసించే హక్కు ఉందా?" అని యోగి ప్రశ్నించారు. తన ప్రశ్నకు సమాజ్‌వాదీ పార్టీ సమాధానం ఇవ్వాలన్నారు. ఒకవైపు మహాకుంభ్‌ను విమర్శిస్తూ, మరోవైపు దేశంలోని ఆలయాలను ధ్వంసం చేసిన ఔరంగజేబ్ వంటి వ్యక్తిని పొడుగుతున్నారని, సొంత పార్టీ ఎమ్మెల్యేలను ఎందుకు కంట్రోల్ చేయడం లేదో ఎస్పీ వివరణ ఇవ్వాలని అన్నారు.మహారాష్ట్రకు చెందిన సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే అబూ అజ్మీ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఔరంగజేబ్‌పై ప్రశంసలు కురిపించారు. ఆయన సమర్థుడైన పాలకుడని, క్రూరుడు కాదని ప్రశంసించారు. ఔరంగజేబ్ హిందూ వ్యతిరేకి కాదన్నారు. ఆయన పాలనాయంత్రాగంలో 34 శాతం మంది



హిందువులు ఉన్నారని, అనేక మంది హిందువులు సలహాదారులుగా ఉన్నారని చెప్పారు. ఆయనే మత మార్పిడి జరిపి ఉంటే ఇప్పుడు హిందువుల పరిస్థితి ఎలా ఉండేదే ఊహించుకోవచ్చన్నారు. ఆయన వ్యాఖ్యలపై దుమారం రేగడంతో అబూ అజ్మీ క్షమాపణలు చెప్పారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని, తాను ఛత్రపతి శివాజీ మహారాజ్, సంభాజీ మహారాజ్ గురించి కానీ ఇతర గొప్ప వ్యక్తుల గురించి కానీ ఎలాంటి కించపరచే వ్యాఖ్యలు చేయలేదని, ఒకవేళ ఎవరి మనోభావాలైనా గాయపడి ఉంటే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. కాగా, వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో అబూ అజ్మీని ప్రస్తుత మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ముగిసేంత వరకూ సస్పెండ్ చేశారు.

# 'విపశ్యన' ట్రిప్ సైతం రాజకీయ విమర్శలు



**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల బహిరంగంగా ఎక్కువగా కనిపించడం లేదు. ప్రస్తుతం ఆయన పంజాబ్ రాష్ట్రం హెూషియార్‌పూర్‌లోని "విపశ్యన" ధ్యాన కేంద్రంలో బుధవారం నుంచి పదిరోజులు పాటు పాల్గొంటున్నారు. తాజాగా ఆయన 'విపశ్యన' ట్రిప్ సైతం రాజకీయ విమర్శలకు దారితీసింది. చుట్టూ కంచుకోట లాంటి భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య ఆయన ధ్యాన కేంద్రానికి వెళ్లడం ఈ విమర్శలకు కారణమైంది. సామాన్యుడనని చెప్పుకుని రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్ అసలు రూపం మరోసారి బయటపడిందంటూ దీనిపై విపక్షాలు మండిపడుతున్నాయి.కేజ్రీవాల్ ట్రిప్ కోసం ఏర్పాటు చేసిన భారీ భద్రతపై ఆప్ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చురకలు వేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ భద్రతతో కేజ్రీవాల్ భద్రతను పోల్చారు. "వీఐపీ సంస్కృతి అంటూ యావత్ ప్రపంచాన్ని ఆడిపోసుకున్న కేజ్రీవాల్ ఈరోజు డొనాల్డ్ ట్రంప్‌కు మించి సెక్యూరిటీ కవర్‌తో తిరిగుతున్నారు" అంటూ ఆమె ట్వీట్ చేశారు.కేజ్రీవాల్ 'వీఐపీ మహారాజా'లా తిరుగుతున్నారంటూ బీజేపీ నేత, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సర్సా వ్యాఖ్యానించారు. ఒకప్పుడు వేగనార్‌లో తిరుగుతూ సాధారణ వ్యక్తిలా నటించిన కేజ్రీవాల్ ఇప్పుడు విపస్యనా ధ్యానకేంద్రానికి భారీ మందీమార్బలంతో వెళ్లడాన్ని ప్రశ్నించారు. ఆయన కాన్వాయ్‌లో బుల్లెట్‌ప్రూఫ్ ల్యాండ్ క్రూయెజర్, 100 మందికి పైగా పంజాబ్ పోలీసు కమెండోలు, జామర్లు, అంబులెన్సులు ఉన్నాయి. ఇదంతా విపాస్యనా కేంద్రానికి ధ్యానం కోసం వెళ్లేందుకు వీఐపీ మహారాజా ట్రీట్‌మెంట్. ఆప్ అసలు రూపం ఏమిటో బయట పడింది. వంచన, హిపోక్రసీ మరోసారి వెల్లడైంది.. అని అన్నారు.కేజ్రీవాల్ వీఐపీ కల్చర్‌పై కాంగ్రెస్ పార్టీ సైతం విమర్శలు గుప్పించారు. కేజ్రీవాల్ అధికార దాహం గురించి తాను పదేళ్లుగా చెబుతూనే ఉన్నానని, నిరాడంబరత అనేది కేవలం ఒక నాటకమని, అధికారంలోకి వచ్చాక ఆయన విలాసాలకు అంతుండదని కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ అన్నారు. మెడిటేషన్ సెంటర్‌కు 100 వాహనాలతో కూడిన కాన్వాయ్‌లో కేజ్రీవాల్ వెళ్లడాన్ని ఆయన నిలదీశారు. కాగా, కేజ్రీవాల్ తన భార్య సునీతతో కలిసి ఈనెల 15 వరకూ ధ్యాన కేంద్రంలో ఉంటారు.

# మహిళా జైలుపై డ్రోన్ కలకలం..




**తిరువనంతపురం, తెలంగాణముచ్చట్లు :**
మహిళా జైలుపై ఒక డ్రోన్ ఎగిరింది. రెండుసార్లు అక్కడ తిరిగి మాయమైంది. ఈ సంఘటన కలకలం రేపింది. దీంతో జైలు భద్రతపై ఆందోళన రేపింది. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కేరళలోని కన్నూర్‌లో ఈ సంఘటన జరిగింది. జిల్లా జైలు, ప్రత్యేక సబ్ జైలు వెనుక మహిళా జైలు ఉన్నది. ఈ జైలు చుట్టూ ఎత్తైన గోడలు ఉన్నాయి.కాగా, మార్చి 1న రాత్రి 11.15 గంటల సమయంలో మహిళా ఖైదీలున్న జైలుపై ఒక డ్రోన్ ఎగిరింది. 25 మీటర్ల ఎత్తులో రెండుసార్లు అక్కడ తిరిగింది. డ్రోన్ ఎగరడాన్ని జైలు సిబ్బంది గమనించారు. జైలు సూపరింటెండెంట్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు.మరోవైపు ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేశారు. ఆ డ్రోన్‌ను ఎవరు ఎగురవేశారు?, ఎందుకు ఎగురవేశారు? ఏదైనా భద్రతా ముప్పు పొంచి ఉన్నదా? అన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంద్ర బస్సు బోల్తా ఘటనపై మంత్రి పొంగులేటి విచారం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కొణిజర్ల మండలం తనికెళ్ళ సమీపంలో ఇంద్ర బస్సు బోల్తా పడింది. ఈ ఘటన పై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఘటనలో తీవ్ర గాయాలు అయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత వైద్యులను ఆదేశించారు. ప్రమాద ఘటన పై విచారణ చేపట్టాలని పోలీసులను ఆదేశించారు.

# దేశంలో తొలిసారిగా ఈ తరహా విధానం..

**ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్‌ను ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఏపీకి ఆర్థికంగా మరిన్ని వెసులు బాట్లు కల్పించే అంశంపై నిర్మలా సీతారా మన్‌తో సీఎం, ఆర్థిక మంత్రి చర్చలు జరిపారు. ఇటీవలే ఏపీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ వివరాలను ఆమెకు వివరించారు. క్యాపిటల్ ఎక్స్ పెడించర్ నిధుల కోసం ప్రత్యేకంగా వీజీఎఫ్ స్కీం ప్రవేశపెట్టడంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. దేశంలో తొలిసారిగా ఈ తరహా విధానం ఉందన్న చర్చల్లో భాగంగా నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు .వీజీఎఫ్ స్కీంలో భాగంగా కార్పస్ ఫండ్ నిమిత్తం రూ. 2 వేల కోట్లు కేటాయించామని సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల వివరించారు. వివిధ మార్గాల్లో ఇప్పటి వరకు అందించిన సాయంపై నిర్మలా సీతారామన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇక పైనా ఇదే తరహా సహకారం ఉండాలని.. వీలైనన్ని కేంద్ర పథకాలను



రాష్ట్రంలో అమలు చేసేందుకు సిద్దంగా ఉన్నామని, తమకు నిధులు కూడా అదే స్థాయిలో వచ్చేలా చూడాలని కేంద్ర ఆర్థిక మంత్రిని సీఎం చంద్రబాబు, మంత్రి పయ్యావుల కోరారు

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# పురపాలకంతో పాలన మరింత సౌలభ్యం...!

- మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో నూతన మున్సిపాలిటీ అన్ని రకాలుగా అభివృద్ధి
- ఎన్నికల్లోగా పార్టీని మరింత పటిష్ట పరుచుకోవాలి
- ముఖ్యనాయకుల సమావేశంలో వక్తలు దయాకర్ రెడ్డి, రామ్మూర్తి నాయక్, హరినాథబాబు, వెంకట్ రెడ్డి



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
పంచాయతీలతో పోలిస్తే పురపాలకంతో పాలన మరింత సౌలభ్యంగా మారుతుందని, మంత్రి పొంగులేటి శీనన్న ఆశీస్సులతో ఏదులాపురం నూతన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నూత నంగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని 12 గ్రామాల ముఖ్యనాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో తొలుత ఆయా గ్రామాల నాయకులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంతరం ముఖ్యఅతిథులుగా హాజరై దయాకర్ రెడ్డి, కల్లెం వెంకట్ రెడ్డి, బైరు హరినాథబాబు, ధరావత్ రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ.... ఖమ్మం రూరల్ మండలంలో విలీనమై ఉన్నప్పుడే పై 12 గ్రామాలను గడిచిన ఏడాది కాలంలో కాంగ్రెస్ హయంలో శీనన్న నేతృత్వంలో అభివృద్ధి పరుచుకున్నామని తెలిపారు. ప్రస్తుతం అవి మున్సిపాలిటీలోకి రావడం ద్వారా పాలన మరింత సౌలభ్యమై అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉ ందని పేర్కొన్నారు. త్వరలోనే మున్సిపాలిటీకి ఎన్నికలు వస్తాయని అప్పటిలోగా పార్టీని ఇంకా మరింత పటిష్ట పరుచుకోవాలని ఆయా ప్రాంతాల నాయకులకు సూచించారు. తాజా సమాచారం ప్రకారం 32వార్డులుగా ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పడిందన్నారు. అంటే ఒక్కో ప్రాంతం నాలుగైదు డివిజన్‌లుగా విభజించ బడిందని తెలిపారు. దీని ద్వారా ఆయా ప్రాంతాల్లో పాలన మరింత మెరుగుపడి ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ధీటుగా పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. పంచాయతీలుగా ఉన్నప్పుడే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మున్సిపల్ పాలన మొదలయ్యాక డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచుకుందామని తెలిపారు. బీటీ రోడ్లకు ప్రతిపాదనలు పంపి నిధులు కూడా మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా అనేక రకాలుగా నాయకుల సమిష్టి కృషితో ఏదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని వారు పేర్కొన్నారు.





## జన్మదిన వేడుకలలో పాల్గొన్న మల్లి బాబు, వెంకట నరసయ్య, సత్యనారాయణ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ 52వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య మరియు యాదవ సంఘం నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిభారీ కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. పాల్గొన్న ప్రతివారికి చిత్తారి సింహాద్రి కృతజ్ఞతలు తెలియజేసి, కీర్తిశేషులు అన్నగారు చిత్తారు శ్రీహరి ఆశీస్సులతో అందరి అభినందనలతో, ఇంత ఆనందంగా గడుపుతున్నానని హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, బండారు ప్రభాకర్, పుచ్చకాయల కృష్ణ చేతుల నాగేశ్వరరావు, బమ్మిడి శ్రీను, తెల్లబోయిన రమణ మొరిమేకల కోటయ్య, వాకదాని కోటేశ్వర రావు, పొదిల సతీష్, మెడిదల మల్లేష్ కనక బండి విజయలక్ష్మి హనుమకొండ రమేష్, లాయర్ శ్రీను,తోడేటి లింగరాజు, అడపా పుల్లారావు,బి ఎన్. దేవరాజు, తాళ్లూరు చలపతి ఎస్.కె రంజాన్,పసలపూడి రమేష్, కన్నెబోయిన రవి,బానోత్ సుధాకర్, చిత్తారు విశ్వనాథం, తుప్పా తి రవి, వేముల శ్రీను, గోసు రవి రామాచారి, మంద సంజీవరావు, సి హెచ్ సుందరయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
వనపర్తి నియోజకవర్గం లోని వివిధ మండలాలకు సంబంధించిన 11 మంది లబ్ధిదారులకు రెండు లక్షల ముప్పై వేల రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, పెద్దమందడి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, జానంపేట నాగరాజు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## క్రచ్ సెంటర్‌ను పిల్లలకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి





- వేసవి దృష్ట్యా క్రచ్ సెంటర్ లో ఏసి ఏర్పాటు
- పిల్లలు ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన ఏర్పాట్లు
- కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
క్రచ్ సెంటర్‌ను పిల్లలకు ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి తనిఖీ చేసారు. క్రచ్ సిబ్బంది రాణిని రోజువారి ఎంత మంది పిల్లలు ఉంటున్నది, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని క్రచ్ సెంటర్లో ఏసి ఏర్పాటు చేయాలని, డోర్ మూసినప్పుడు చీకటి రాకుండా సెమీ ట్రాన్స్పరెంట్ డోర్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంచి 5 స్టార్ రేటింగ్ ఉన్న ఏసీ కొనుగోలు చేయాలని అన్నారు. క్రచ్ సెంటర్ కు పిల్లలు బయటకు వెళ్ళకుండా చిన్న గేట్ ఏర్పాటు చేయాలని అన్నారు.పిల్లలు క్రచ్ సెంటర్‌లో ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా అవసరమైన ఆట వస్తువుల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్ కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయానికి రాగానే సంరక్షణ కేంద్రం క్రచ్ లో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్ధవంతంగా ముగించుకొని, ఇంటికి వెళ్లేప్పుడు తిరిగి తీసుకొని వెళ్లవచ్చని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, క్రచ్ ఇంచార్జి రాణీ, అధికారులు, తదితరులు ఉన్నారు.

## పోలీస్ కుటుంబాలకు ఉచిత కంటి వైద్య పరిక్షలు





**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
వాసన్ ఐ కెర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరిక్షల వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ సూచనల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బుధవారం రెండు వందల మంది పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బందికి ఆరోగ్యవంతమైన కంటి చూపు కోసం ఈ మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమ కంటి చూపును మెరుగుపరచుకోవడం, అలాగే కంటి చూపు సరిగా లేని వారికి రాయితీలో శస్త్ర చికిత్సలు, కళ్ళజోళ్ళను పంపిణీ చెయ్యడం జరుగుతుందని అన్నారు. ఈనెల 12 వ తేది వరకు పోలీస్ కళ్యాణ మండపంలో కంటి వైద్య నిపుణులు అందుబాటులో వుంటారని,వివిధ రకాల కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్,డాక్టర్ శివరామ్, రాజేష్, జితేందర్, అప్సర్,సాయిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడిని సన్మానించిన చిన్నారెడ్డి



**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**
ఏదుల మండల కేంద్రం లో ప్రభుత్వ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగం చేస్తూ ఈరోజు పదవి విరమణ పొందిన దామోదర్ రెడ్డిని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సన్మానించారు .తన సహచర ఉపాధ్యాయ బృందం, బంధుమిత్రులు కూడా దామోదర్ రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది.చిన్నారెడ్డి మాట్లాడుతూ..అన్ని ఉద్యోగాల కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని అన్నారు.నేటి బాలలను అక్షరాసులుగా తీర్చిదిద్ది సమాజంలో వివిధ ఉద్యోగాలలో స్థిరపడటానికి సరైన ఉపాధ్యాయుడే కారణం అవుతారు కావున విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించాలని అన్నారు.ఉపాధ్యాయ వృత్తిలో దామోదర్ రెడ్డి క్రమశిక్షణతో ,స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందిరని అన్నారు.పదవి విరమణ అనేది అనివార్యమని ప్రతి ఒక్కరు పదవి విరమణ పొందవలసి వస్తుందని అన్నారు.దామోదర్ రెడ్డి భావి జీవితం సుఖ శాంతులతో ,ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకోవడం జరిగింది. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సహదేవ్ , ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఉచిత మధ్యాహ్న భోజనాన్ని దివ్యాంగులు ఉపయోగించుకోవాలి





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి కలెక్టరేట్‌లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 40 రోజుల క్రితం ప్రజావాణి లో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయానికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్‌కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజలందరికి సేవ చేసేందుకే అధికారులు ఉన్నారని, ముఖ్యంగా సమాజంలో వెనుక బడిన వారికి, దివ్యాంగులకి, బలహీన వర్గాల వారికి సహాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం, వివిధ పనులపై ఎప్పుడు కలెక్టరేట్ కు దివ్యాంగులు వచ్చిన క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.రాబోయే 3 నెలల కాలంలో ప్రతి దివ్యాంగుడికి తప్పనిసరిగా యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని క్యాంటీన్‌లో సదరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి. కార్డుతో టోకెన్ పొందిన వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనం కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నగరానికి కొంత దూరంలో ఉన్న నేపథ్యంలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగవద్దని ఈ ఏర్పాటు చేశామని, నాణ్యమైన భోజనాన్ని క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామని, ఒక భోజనంపై 80 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులను అతిథులుగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టరేట్‌కు వచ్చిన దివ్యాంగులందరికి ఉచిత భోజనం అందుతుందని, ఎవరిని తిరస్కరించడం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మృత దేహానికి నివాళులర్పించిన పలువురు

**జఫర్గడ్ ,తెలంగాణ ముచ్చట్లు:**
మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో కూరపాటి జగదాంబ మరణించగా బుధవారం ఆమె భౌతిక దేహాన్ని సందర్శించి,నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నెపు అశోక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిట్టిమల్ల క్రిష్ణమూర్తి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్ .వారితో పాటు గ్రామశాఖ అధ్యక్షుడు రాపర్తి చంద్రయ్య, గద్ద కొమురయ్య, కూరపాటి రాజేందర్, రాపర్తి రాజ్ కుమార్,తొనుపునూరి దామోదర్, కొంతం నగేష్, గున్రెడ్డి నరేందర్ రెడ్డి, పాక నర్సయ్య, నక్క సోమయ్య,, చిలువేరు మల్లయ్య, నక్క అజయ్ తదితరులు ఉన్నారు.

## పాడి రైతులు గర్భకోశ చికిత్స శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

**జఫర్గడ్, తెలంగాణ ముచ్చట్లు:**
మండలం లోని హిమ్మత్నగర్ లో జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ఉప్పుగల్ పశు వైద్యాధికారి డా. కె. శ్రీనాథ్ పాల్గోని వారు మాట్లాడుతూ.. హిమ్మత్నగర్ గోపాల మిత్ర సెంటర్ లో పనిచేస్తూ, గుండెపోటుతో గోపాల మిత్ర సాంబరాజు రవి మరణించగా వారి భార్య దివ్యను ఎంపిక చేసి కరీంనగర్ లో శిక్షణ ఇచ్చి, గోపాల మిత్ర నియమించినట్లు తెలిపారు. నేటి నుండి రైతులకు హిమ్మత్నగర్ సెంటర్ నుండి కృత్రిమ గర్భధారణ సేవలు అందుబాటులో ఉంటాయి అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య విఎ మంజుల, గోపాల మిత్ర సూపర్వైజర్ రాజేశ్వర్ రావు, గోపాల మిత్రలు చిలువేరు నగేశ్, రాజు, సంపత్, గోపాల్, రజిత పాల్గొన్నారు.

## తనికెళ్ల వద్ద ఆర్టీసీ బస్సు బోల్తా ఘటనపై ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి విచారం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలం తనికెళ్ల సమీపంలో ఆర్టీసీ బస్సు బుధవారం ఉదయం బోల్తా పడిన ఘటనపై ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారంతా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ లో ఉన్న ఎంపీ గారు.. ఈ ప్రమాద విషయం తెలుసుకొని ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రమాద కారణాలపై ఆరా తీశారు. వైద్యాధికారులతో మాట్లాడి.. మెరుగైన చికిత్స అందేలా చూస్తామని పేర్కొన్నారు.

# ఈ నెల 16న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

- వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం
- స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ లాంచనంగా ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- నియోజకవర్గకేంద్రంలో 50వేల మందితో భారీ బహిరంగ సభ
- అభివృద్ధి పనుల కోసం నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి రాలేదు
- ప్రతిపక్ష నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారు
- పని లేనివారితో పెట్టుకొని నా సమయం వృధా చేసుకోను
- నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలి
- నియోజకవర్గంలో మన బలం ఏంటో నిరూపించాలి
- ఈ నెల 16న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి






**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:** ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే సమయం ఆసన్నమైందని.... ఈ నెల 16న దాదాపు 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో నాయకులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలోని 7మండలాల మండల కమిటీలకు, మండల సమన్వయ కమిటీలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మంజూరు అయిన 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. ఆయా మండలాల ముఖ్య నాయకులు మార్చి 7,8,9,10,11తేదీలలో మండల ముఖ్య నాయకులు మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించాలని తెలిపారు. ప్రతీ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి గ్రామ సమస్యలపైన, అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన విషయాలపైన చర్చించాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలో మండలంలో మంజూరు అయిన అభివృద్ధి పనులను కార్యకర్తలకు వివరంగా చెప్పాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు. గ్రామంలో పాత, కొత్త అనే బేధం లేకుండా అందరిని సమన్వయం చేయాలని తెలిపారు. ప్రతీ గ్రామంలో 15మందికి తగ్గకుండా యువజన, మహిళా కాంగ్రెస్ కమిటీలను అలాగే 5మందికి తగ్గకుండా సోషల్ మీడియా కమిటీలను ఏర్పాటు చేయాలని ఈ కమిటీల ఏర్పాటులో అందరికీ అవకాశం కల్పించే విధంగా చూడాలని సూచించారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభకు 50వేల మందికి తగ్గకుండా జన సమీకరణ చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఒక్కో బూత్ నుండి 150కి తగ్గకుండా జన సమీకరణ చేయాలని తెలిపారు. ఒక్కో బూత్ కు ఇద్దరు లేదా ముగ్గురు ఇంచార్జ్ లను నియమించాలని, జన సమీకరణ, వాహనాల ఏర్పాటు బాధ్యత ఇంచార్జ్ లదే అని స్పష్టం చేశారు. మళ్ళీ మార్చి 12,13తేదీలలో మండలాల వారీగా ఆయా మండల కేంద్రాలలో సమీక్షా సమావేశాలు ఉంటాయని పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గ్రామాల పర్యటన వివరాలను రేపు సాయంత్రం లోగ అందించాలని, ఆ షెడ్యూల్ ప్రకారమే ఆయా గ్రామాలకు ముందుగా సమాచారం అందించాలని సూచించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు. గ్రామాల నుండి కేవలం కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలనే తీసుకు రావాలని వెల్లడించారు. గ్రామం నుండి వచ్చే వారితో సమన్వయం చేసుకుంటూ సభలో ఇబ్బంది ఉండకుండా చూసుకోవాలని సూచించారు. అందరం కలిసి పార్టీ కోసం కష్టపడదామని, పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సీఎం రేవంత్ రెడ్డి బ్రహ్మరథం పట్టి ముఖ్యమంత్రిని సంతోష పెట్టాలని కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మంజూరు అయిన 100పడకల అస్పత్రి, డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, డిగ్రీ కాలేజ్, ఘనపూర్ నుండి నవాబ్ పేట కెనాల్ సిసి లైనింగ్, పంచాయతీ రాజ్ రోడ్లు, 3సబ్ స్టేషన్లు, డీఈ ఆఫీస్, బంజారా భవన్ తో పాటు జనవరి 26న 4నాలుగు సంక్షేమ పథకాలను మండలానికి ఒక గ్రామంలో ప్రారంభించిన గ్రామాలకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం ని నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు కోరడం జరుగుతుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి పర్యటించలేదని అన్నారు. మొట్ట మొదటి సారిగా నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహిరంగ సభ ద్వారా ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని అన్నారు. పని లేని వారితో పెట్టుకొని నా సమయాన్ని వృధా చేసుకొనని, నా ఎజెండా కేవలం నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టుతో సాధ్యమైనంత వరకు సాగు నీరు అందిస్తున్నానని తెలిపారు. జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకురాగలిగాని పసలేని మాటలు మాట్లాడే వారు ఒకసారి జీడికల్ వెళ్లి చూడాలని హితవుపలికారు. ప్రతీ ఒక్కరూ సహకరించి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బౌద్ధ స్తూపం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

- మంజూరైన నిధులతో పనులు చేపట్టాలి
- అదనపు కలెక్టర్‌కు వినతి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ఖమ్మంజిల్లాలోని నేలకొండపల్లిలో ఉన్న బౌద్ధ స్తూపం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, అలాగే బౌద్ధ బిక్షవులు వచ్చిన ప్పుడు బస చేయడానికి కావలసిన గదులు, నీటి సదుపాయం ఏర్పాటు చేయాలనీ ఇప్పటివరకు పెండింగ్ లో వున్న లక్షల రూపాయల విద్యుత్ బకాయి బిల్లులను చెల్లించాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి బౌద్ధ బిక్కు బుద్ధిస్ట్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బిక్కు సద్ధా రక్కితః,బిక్కు ప్రజ్ఞానంద విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్లో బుధవారం అధనం కలెక్టర్ ను కలిసి వినత పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆయా శాఖల ప్రభుత్వ అధికారులను,ఖమ్మం జిల్లా కలెక్టర్ ను, రాజకీయ నాయకులను,అనేక సార్లు కలిసి విన్నవించిన గాని పట్టించుకోవడం లేకపోగా.బౌద్ధ స్తూపం అభివృద్ధి కొరకు 2.5 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసినాగాని ఇంతవరకు అభివృద్ధి పనులు ప్రారంభించలేదని తెలిపారు. బౌద్ధ స్తూప అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మార్చి 15 నుండి జరిగే భీమ్ దీక్ష పోస్టర్ ను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలోబౌద్ధ ఉపాసకలు నందిగామ రాజ్ కుమార్ దగ్గుపాటి రమాదేవి, ఈధయ్య,స్వేరోస్ శ్రీకాంత్, గద్దల ప్రవీణ్, కొమ్ము రవి,అక్బర్,సాయి,శ్రవణ్,వాసు,సందీప్, యస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీ బహుజనులు బౌద్ధ ఉపాసకలు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం బీజేపీ కైవసం..

మొదటిపేజీ తరువాయి

చేసుకుంది. అయితే ఓట్ల లెక్కింపు రెండ్రోజులుగా ఎంతో ఉత్కంఠను రేకెత్తించింది. మ్మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలకపోవడంతో రెండో రౌండ్ ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు. (మంగళవారం) రాత్రి 12 గంటల వరకూ ఆరు రౌండ్లు లెక్కించగా.. బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి కన్నా 6,931 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. వరసగా ఐదు రౌండ్లు ఆధిక్యం కనబరిచిన బీజేపీ.. 6, 7వ రౌండ్లలో మాత్రం వెనకబడింది. ఆరో రౌండ్‌లో నరేందర్‌రెడ్డి 211 ఓట్ల స్వల్ప ఆధిక్యం సాధించారు. ఏడో రౌండ్‌లో నరేందర్‌రెడ్డికి 600 పైచిలుకు ఓట్ల ఆధిక్యం లభించింది. అయితే నేడు సాగిన ఓట్ల లెక్కింపులో అదృష్ఠం బీజేపీ అభ్యర్థిని వరించింది. దీంతో మ్మొదట్నుంచీ గెలుపుపై ధీమాగా ఉన్న కాంగ్రెస్ నేతలపై ఒక్కసారిగా పిడుగుపడినట్లు అయ్యింది. కాగా, కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ స్టేడియం వద్ద బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.

## మహిళా భవనాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి

ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వేంకటేశ్వర కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో జీహెచ్ఎంసీ సరూర్‌నగర్ సర్కిల్ ఉపక మిషనర్ సుజాత, మహేశ్వరం నియోజకవర్గ యూత్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దర్పల్లి అశోక్, వేంక టేశ్వరకాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధనంరెడ్డి, కార్యద ర్శి కనకారావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, పాల్గొన్నారు.

## అలా జరక్కపోతే నేను తప్పుకుంటా

మొదటిపేజీ తరువాయి

కష్టమవుతుందన్నారు. బీజేపీ మరోసారి నితీష్ కుమార్‌కు సీఎం పగ్గాలు ఇవ్వడానికి నిరాకరిస్తే ఆయన మళ్లీ సీఎం పదవి కోసం కూటమి మారేందుకు ప్రయత్నించవద్దని, అయితే ఆయన ఏ కూటమిలోకి వెళ్లినా ఆ పార్టీకి వచ్చే తక్కువ సీట్లతో ఆయనకు ఉన్నత పదవి (సీఎం) దక్కడం అసాధ్యమని అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది అక్టోబర్–నవంబర్‌లో జరగాల్సి ఉన్నాయి.

# వరంగల్ రైతుల ఆందోళన

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన పనుల్లో భాగంగా.. రెవెన్యూ అధికారులు భూముల సర్వేకు వెళ్లారు. వారిని అడ్డుకుని రైతులు నిరసన చేపట్టారు. జై జవాన్.. జై కిసాన్ అంటూ రోడ్డెక్కి నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న మామునూరు సీఐ ఒంటేరు, ఇతర పోలీస్ అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకుని రైతులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. కానీ తమకు న్యాయం జరిగేదాక భూముల సర్వే ముందుకు కదలనివ్వబోమని రైతులు స్పష్టం చేశారు. దీంతో మామునూరు ఎయిర్ పోర్టు సమీపంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. విషయం తెలుసుకున్న వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎమ్మార్వో నాగేశ్వరరావు ఇతర అధికారులు అక్కడికి చేరుకుని రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. మామునూరు ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు తాము వ్యతిరేకం కాదని భూములు కోల్పోతున్న రైతులు స్పష్టం చేశారు. ఇక్కడ భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎయిర్ పోర్టు కింద భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలని, అంతేగాకుండా విమానాశ్రయం పునరుద్ధరణలో భాగంగా నక్కలపల్లి రహదారిని క్లోజ్ చేస్తున్నారని.. తమకు ప్రత్యామ్నాయంగా మరో రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇక్కడి రైతుల డిమాండ్ ను ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని.. ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లించని లేని పక్షంలో భూమికి బదులు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎయిర్ పోర్టు భూసేకరణపై గతంలో నిర్వహించిన సమావేశం సందర్భంగా జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ రైతులకు హామీ ఇచ్చారని.. బహిరంగ మార్కెట్ ప్రకారం రేటు చెల్లిస్తామని చెప్పారని రైతులు చెబుతున్నారు. ఆ లెక్క ప్రకారం మామునూరు ఎయిర్ పోర్టు చుట్టుపక్కల రూ.5 కోట్లకుపైగా ధర పలుకుతోందని, దాని ప్రకారమే అన్నదాతలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులు కోరుకున్న ప్రకారం వ్యవసాయ భూములు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడేమో తమకు ఎలాంటి క్లారిటీ ఇవ్వకుండానే సర్వే మొదలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడిపల్లి, నల్లకుంట గ్రామాలకు చెందిన రైతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టడంతో పోలీసులు భారీ సంఖ్యలో మోహరించారు. రైతుల ధర్నాకు ఎలాంటి అనుమతి లేదని, వెంటనే ఆందోళన విరమించాల్సిందిగా సూచించారు. కానీ తమ జీవనోపాధికి సంబంధించిన అంశం కావడంతో అన్నదాతలు రోడ్డుపై నినాదాలతో హోరెత్తించారు. దాదాపు 200 మంది వరకు పోలీసులు మోహరించడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొనగా.. తమకు న్యాయం జరిగేంతవరకు ఎయిర్ పోర్టుకు భూములు ఇచ్చేది లేదని అక్కడి రైతులు స్పష్టం చేస్తున్నారు. విమానాశ్రయ పునరుద్ధరనకు ఇంకో 253 ఎకరాలు సేకరించాల్సి ఉండగా.. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## ఆకట్టుకున్న గర్రెపల్లి ఆధ్యాత్మిక ప్రవచనము

- ఆమ్నాయవర్ధిని మిత్రబృందం వారిచే నిర్వహణ
- 9వ తేదీ వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు
- లోక కళ్యాణార్థం నిర్వహించే మహా కార్యక్రమం

**మంథని, తెలంగాణ ముచ్చట్లు :** మంథని పట్టణంలోని శ్రీ శీలేశ్వర – సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 9వ తేది వరకు సంపూర్ణ ఋగ్వేద స్వాహాకార యజ్ఞము నిర్వహిస్తున్నారు. 3వ తేదీ పాల్గున శుద్ధ చతుర్థి నుండి 9వ తేదీ పాల్గొన శుద్ధ దశమి వరకు ఏడు రోజులపాటు ఈ కార్యక్రమం జరగనుందని శ్రీ ఆమ్నాయవర్ధిని సేవా ట్రస్ట్ సభ్యులు తెలిపారు. గురు వందనము నిత్య పూజ గాయత్రి జప సహిత ఋగ్వేద పారాయణ స్వాహాకారము అలాగే సాయంత్రం 5 గంటలకు సుహాసి నిలచే స్తోత్ర పారాయణము, ప్రదోష పూజ రుద్రక్ర మార్చన, బ్రహ్మశ్రీ వేదమూర్తులు గర్రెపల్లి మహేశ్వర శర్మచే ఆధ్యాత్మిక ప్రవచనము, ప్రసాదన వితరణ అనంతరం మంథని గ్రామ భక్తులచే భజన కార్యక్రమం నిర్వహించినట్లు బ్రహ్మశ్రీ వేదమూర్తులు చింతలపల్లి ఉమా శంకర్ గణాపాఠి వారి బృందము, బ్రహ్మశ్రీ వేదమూర్తులు ఒజ్జల గణేష్ అవధాని, ఆమ్నాయవర్ధిని మిత్రబృందము వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పునీతులు కావాలని వారు కోరారు. ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఆలయ నిర్వాహకులు లోకే మనోహర్, లోకే శరత్‌లు తెలిపారు. ఎంతో ప్రతిష్ట కలిగిన ఈ ఆలయాన్ని పునరుద్ధరించే మహాభాగ్యం కలిగినందుకు వారు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## ప్రతిపక్షం కమలమేనా..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏం జరిగింది? రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాలు ఏ విధంగా ఉండబోతున్నాయి? బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ మద్దతు ఇచ్చినట్టేనా? ఈ ఎన్నికల్లో బోర్లా పడిందెవరు? బీఆర్ఎస్ కోట క్రమంగా బద్దలువు తున్నట్లేనా? అవుననే సంకేతాలు ఆ పార్టీ నేతల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు దాదాపుగా వెలువడ్డాయి. కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీల్లో బీజేపీ మద్దతుదారు మల్క కొమరయ్య గెలిచారు. దీంతో ఆ పార్టీ నేతలు ఫుల్‌ఖుషీగా ఉన్నారు. బీజేపీ గెలుపు తర్వాత మీడియా ముందుకొచ్చేశారు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రధాని నరేంద్రమోదీ పట్ల నమ్మకంతో ఈ తీర్పు వచ్చిందన్నారు సంజయ్. ఈ గెలుపు టీచర్లకు, మోదీకే అంకితమన్నారు. ఇది మామూలు విజయం కాదన్నారు. దేశ వ్యాప్తంగా మేధావి వర్గమంతా మోదీ పట్ల నమ్మకంతో ఉన్నారు. బడ్జెట్‌లో ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు వల్లే ఈ తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఆనాడు కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డిని గెలిపించారన్నారు కేంద్రమంత్రి సంజయ్. 317 జీవోపై బీజేపీ కార్యకర్తలు చేసిన పోరాటాలు, లాఠీఛార్జ్ గుర్తుంచుకున్న ఉపాధ్యాయులు కొమరయ్యను గెలిపించారని తెలిపారు. హేళన చేసిన వారందరీ చెంప చెళ్లుమన్పించేలా తీర్పు ఇచ్చారన్నారు. బండి సంజయ్ చెప్పిన పాయింట్‌లో కీలకమైనది ఉద్యోగులకు పన్ను మినహాయింపు. ఎన్నికల్లో దీని ప్రభావం బాగానే కనిపించింది. ఇది ఎవరు నమ్మినా నమ్మకపోయినా ముమ్మాటికీ నిజం. ఎందుకంటే ఉపాధ్యాయులంతా ఆ పన్ను పరిధిలో వారే కావడం బీజేపీకి కలిసొచ్చింది

# కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :**
సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వారికి వేతనాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి వన్ సిహెచ్‌పిలో జరిగిన కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఒక రోజు విధులకు హాజరు కాకపోతే డబ్బులు పెనాల్టీ వేసే సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలని, సి. హెచ్.పిలో పని చేసే బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమి స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని , షిఫ్ట్ సమయాన్ని ఏడు గంటలకు మార్చాలని, కార్మికులకు రెండు జతల బట్టలు, సేఫ్టీకి సంబంధించిన పనిముట్లను వెంటనే ఇవ్వాలని, కార్మికులపై కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల సింగరేణి వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ఏఐటియూసి ప్రత్యక్ష పోరాటాలకు పిలుపు నిస్తుందని, కార్మిక వర్గం ఏఐటియూసి పిలుపు ఇచ్చె పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన కాంట్రాక్టు కార్మికులను కోరారు. ఈ సమావేశంలో నాయకులు శంకర్ గౌడ్ తిరుపతి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.






## సామాజిక వర్గ పరిధిలో కేసుల పరిష్కార ప్రయత్నం జరగాలి

**వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ**
**వరంగల్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**
కుటుంబం సమాజంలోని వ్యక్తుల మధ్య వచ్చే వివిధ తగాదాలను పరిష్కరించే ప్రయత్నం సామాజిక వర్గ స్థాయిలోనే జరగాలని, అది కుటుంబానికి సమాజానికి మేలు చేస్తుందని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ అన్నారు. వివాదాలను పోలీస్ స్టేషన్ మరియు కోర్టుల దాకా తీసుకవెళ్లినట్లయితే వ్యక్తుల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని, ఇది సమాజానికి హానికరం అని అన్నారు. ఈ విషయంలో సామాజిక వర్గాలకు సంబంధించిన పెద్దలు పోషించవలసిన పాత్రను గురించి చర్చించటానికి వచ్చే శనివారం రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ హనుమకొండకు హాజరవుతున్నారని తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో జరిగే ఈ కార్యక్రమానికి అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన కమ్యూనిటీ మీడియేటర్లు హాజరు కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధి ,కార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్, వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ మరియు ఎం.రమేష్ బాబు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన కమ్యూనిటీ మీడియేటర్లు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

**- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**



**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**
జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదటి రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (5341) మంది హాజరు కావాల్సి ఉండగా, (5154)మంది హాజరు కాగా,(187) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, తొలి రోజు 96 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కాగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వడ్డేపల్లి లోని ఎస్సార్ జూనియర్ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ రెండు కేంద్రాలలో పరీక్ష జరుగుతున్న తీరును అదనపు కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్ల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అదనపు కలెక్టర్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## మున్సిపల్ ఈఈపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోండి

**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :**
ఫిబ్రవరి 19న కరీంనగర్ మున్సిపాల్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న ఈఈ రొడ్డ యాదగిరిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లలో మాదిగ ఉద్యోగులపై కక్ష సాధింపులు జరుగుతున్నవి అనడానికి పిబ్రవరి 19న ప్రభుత్వ విధులలో వున్నా ఈ ఈ రొడ్డ యాదగిరి పై చేయి చేసుకున్న వారిపై ఇప్పటివరకు కూడా ఎలాంటి చట్టపరమైనా చర్యలు తీసుకోలేదు అంటే కేవలం అది కులావివక్ష అనేది మాకు స్పష్టంగా అర్ధమవుతుంది. గతంలో ఒక దళిత మాజీ కార్పొరేటర్ మున్సిపాల్ ఉద్యోగి పై దురషుగా ప్రవర్తించాడని అతన్ని అరస్ట్ చేయాలనీ ఉద్యోగస్తులు అందరూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసారు కానీ యాదగిరి ఒక మాదిగ సామజిక వర్గానికి చెందిన వారు గనుకే మున్సిపల్ ఉద్యోగస్థులు మౌనంగా ఉండటం అంటే అది కులావివక్షగానే కనబడుతుంది అన్నారు. ఇది కరీం నగర్ జిల్లా లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మా దళిత ఉద్యోగ్యాస్తుల పరిస్థితి ఇలాగే వుంది అని మాకు స్పష్టంగా అర్ధమవుతుంది మాదిగ ఉద్యోగస్తులకు అన్యాయం జరిగితే ఒకలాగా ఇతరులకు జరిగితే ఒకలాగా వ్యవహారిస్తున్నారు అనేది మాకు స్పష్టంగా కనబడుతుంది అందుకోసం మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన ధర్నాలు చేస్తామన్నారు మున్సిపాల్ ఇంచార్జి గా వున్నా కలెక్టర్ ప్రత్యేక చోరువా తీసుకోని ఈఈ యాదగిరి న్యాయంచేసి వారిపై చట్టపరమైన చెర్యలు తీసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో బెజ్జంకి అనిల్ మాదిగ ఎం ఆర్‌పిఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దండు అంజయ్య మాదిగ చెంచాల నవీన్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి నలిగంటి మల్లేశ్వరి మాదిగ దండు వరలక్ష్మి మాదిగ కొమ్ముల రాజమల్లు మాదిగ సోదిమేళ్ల వాణి మాదిగ ఓదెల శంకర్ మాదిగ బుద్దుల రమేష్ మాస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులు ఎవరు దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోకూడదు



**పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :**
కాంగ్రెస్ ప్రభుత్వంలో దళారు వ్యవస్థకు తావు లేదని లబ్ధిదారులు ఎవరు దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోకూడదని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు .ఓదెల మండలంలోని శానగొండ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్లకు స్థానిక నాయకులతొ కలిసి ఎమ్మెల్యే ముగ్గులు పోసి భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణరావు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని దాని కింద ఆ గ్రామానికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా మొదటి విడుతగా ఓదెల మండలంలోని శానగొండ గ్రామాన్ని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చడానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ గ్రామంతో పాటు నియోజక వర్గంలోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు సంక్షేమ పథకాలు కూడా అందుతున్నాయని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో సంవత్సరానికి 3500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసారు చేస్తుందన్నారు. నాలుగు సంవత్సరాలకు ఒక్కో సంవత్సరానికి 3500 చొప్పున 14వేల ఇండ్లు ఈ నియోజకవర్గనికి మంజూరు చేసే అవకాశం ఉందని అలాగే ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఐదు లక్షలు ఇచ్చి ఇల్లు కట్టిస్తుందన్నారు. గతంలో వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో 2004 నుంచి 2014 వరకు ఇల్లు లేని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిందని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పది సంవత్సరాలు పాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఏ ఒక్కరికీ కూడా ఇల్లు ఇవ్వలేదని ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ ఇందిరమ్మ ఇల్లు ఇల్లు లేని వారికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో కట్టిన ఇండ్లకు ఎలాంటి బిల్లులు ప్రభుత్వం ఇవ్వదని, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా కొత్తగా కట్టిన ఇండ్లను యాప్ ద్వారా ప్రభుత్వం పరిశీలించి ఇంటికి దశల వారీగా మొత్తం ఐదు లక్షలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కొత్తగా ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారు ఎవరైనా మిమ్ములను డబ్బులు ఇవ్వమని అడుగుతే నాకు నేరుగా ఫోన్ చేయాలని ఎవరికి కూడా ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకూడదని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమం లో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్, నీర్ల శ్రీనివాస్,రెడ్డి రజినీకాంత్,ఆకుల మహేందర్,అక్కం రమేష్,మనోహర్ రావు,రంగు శంకర్, చొక్కారావు, సమ్మి రెడ్డి, అరెల్లి శివాజీ గౌడ్,అశోక్,నంద్రా తిరుపతి, జీల తిరుపతి, ఐల య్య, కుమార్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**
జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా అవసరం అని, టీఎస్‌జెయూ జర్నలిస్టులకు ప్రమాద బీమా అంది ంచడం అభినందనీయమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూని యన్ (టీఎస్‌జెయు) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలి స్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,ఎన్ యుజె(ఐ)జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ ఆధ్వర్యంలో టీఎస్ జెయు జిల్లా కమిటీ సభ్యులు కలసి జర్నలిస్టుల దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జర్నలిస్టులకు టీ.ఎస్.జె.యు ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం సంతోషకరమని అన్నారు.విధి నిర్వహణలో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా వార్తా సేకరణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.అలాంటి సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. టీఎస్‌జెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల



అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వ కల్పించే సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో పని చేసే విధంగా చొరవ తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు,గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు,కడపాక రవి,కోశాధికారి గా సంగెమ్ శేఖర్,ఆర్గనైజ్ సెక్రెటరీ మారేపల్లి చంద్రమౌళి,బొల్లపెల్లి.జగన్,ఈసి సభ్యుదు కె.దేవేందర్ మీడియా ఇంచార్జి కార్కూరి సతీష్.. తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ చెప్పేవి అన్ని అబద్దాలు



**ములుగు జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**
మాలమహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం ములుగు జిల్లా కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల భవనంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక బత్తిని లూకాస్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం నకు ముఖ్య అతిదిగా జాతీయ అధ్యక్షులు డా.పసుల రాంమూర్తి హాజరు అయి ప్రశాంగించారు ఎస్‌సి వర్గీకరణ విషయంలో మంద కృష్ణ మాదిగ చెప్పేవన్నీ అబద్దాలే అని అన్నారు. రాజ్యాంగంలో షెడ్యూల్ కులాలు విడి పొమ్మని చెప్పలేదు అన్నారు రాజ్యాంగం లో ఏ పేజీ లో ఉందొ చూపించాలని డిమాండ్ చేశారు కలిసి రాజ్యాధికారం కోసం కొట్లాడాలి అని ఒక వెళ కులంను తీసివేయాలి అన్న చేర్చాలన్న 341 ఆర్టికల్ ద్వారానే అని మేము నిరూపిస్తమని సవాలు విసిరారు రాజ్యాంగం ద్వారా వర్గీకరణ ఉంటే ఇంత డొంక తిరుగుడు ఎందుకు అని అన్నారు ములుగు మండలం జకారం నకు చెందిన మాజీ సర్పంచ్ దాసరి రమేష్ కు రాష్ట్ర కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకొని ములుగు జిల్లా ఇచ్చార్జి గా నియామక పత్రం అందచేశారు ఎస్ సి వర్గీకరణ తీర్పు రాజ్యాంగానికి విరుద్దంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తీరు బాధాకరం అన్నారు. ఓటు రాజకీయ చేసే బీజేపీ కాంగ్రెస్ పార్టీలు మాలల అగ్రహానికి గురికాక తప్పదాన్నారు ఎస్ సి వర్గీకరణ విషయం కాంగ్రెస్ పార్టీ పునరాలోచించాలి అని డిమాండ్ చేశారు బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు రాజ్యాంగం 341 ఆర్టికల్ ద్వారా మాత్రమే వర్గీకరణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి రమేష్ బుర్రి దేవేందర్ కట్ల సతీష్ చిలుక బత్తిని లూకాస్ జెట్టి శంకరయ్య మెడ అంబేద్కర్ బాణాల విజయరావు బత్తుల కృష్ణ కే రాము సోమా శ్రీను కుమ్మరి వెంకన్న జనగాం సమ్మారావు తదితరులు పాల్గొన్నారు

## ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరం



**హనుమకొండ, తెలంగాణముచ్చట్లు :**
ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరం అని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎల్‌ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై బుధవారం ప్రధాన కార్యాలయం లో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు పూర్తి చేసిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిని సమీక్షించి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన లో వేగం పెంచాల్సిన అవ సరం ఉందని ప్రజలకు అవగాహన కల్పించడం కోసం బల్దియా ప్రధాన కార్యాలయంతో పాటు కాశీబుగ్గ ఖాజీపేట సర్కిల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్కలను ఏర్పాటు చేయాలని సిపిని ఆదేశించారు. వార్డు ఆఫీసర్ లు ప్రతి రోజు 50 దరఖాస్తులను పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని ఎల్ ఆర్ ఎస్‌పై అవగాహన కోసం సర్వేయర్‌ల సేవలు వినియోగించుకోవాలని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసీపీలు రజిత నస్రీన్ ఖలీల్ శ్రీనివాస్ రెడ్డి యేర్షద్ పాల్గొన్నారు.

## శాంతి ఖని గని వద్ద లాంగ్ వాల్ వ్యతిరేక పోరాటం



**బెల్లంపల్లి, తెలంగాణముచ్చట్లు :**
బెల్లంపల్లి శాంతిగని వద్ద రేపు ఉదయం జరిగే లాంగ్ వాల్ ప్రాజెక్టు విస్తరణ ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామంలోని ప్రజలందరూ వచ్చి లాంగ్ వాల్ ప్రాజెక్ట్ వల్ల మనకు జరిగే నష్టాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని లాంగ్ వాల్ వ్యతిరేక పోరాట సమితి సభ్యుడు రామగోని అశోక్ గౌడ్ తెలిపారు. బుధవారం పేరుక పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి లాంగ్ వాల్ ప్రాజెక్టు విస్తరణ వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఇంకేం అధికారులు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మళ్లీ లాంగ్ వాల్ ప్రాజెక్టు విస్తరణ కు ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతుండటని రైతులు పూర్తిగా వ్యతిరేకించి అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాంగ్ వాల్ వ్యతిరేకత సమితి సభ్యులు రామగౌని అశోక్ గౌడ్, పెట్టం పోచయ్య, పెట్టం సత్తయ్య, కుదిరే తిరుపతి, బాకం సుమన్, గోలేటి తిరుపతి తో పాటు పాటు గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# మీనాక్షి మార్క్..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
ఏఐసీసీ కొత్త ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పనితీరుపై సమీక్షలు నిర్వహించనున్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గ స్థాయిలో పార్టీ పనితీరును తెలుసుకునేందుకు గాంధీభవన్‌లో 4వ తేదీ నుంచి సమీక్షలు నిర్వహించారు. తొలుత మంగళవారం మెదక్, మల్కాజిగిరి పూర్తి చేయగా రెండో రోజు బుధవారం కరీంనగర్, ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నేతలందరితో సమీక్షించారు.టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగే సమీక్షలకు.. ఆయా పార్లమెంట్ నియోజక వర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీలు, ఇతర ముఖ్యనేతలందరూ రావాలని ఇప్పటికే ఆహ్వానాలు వెళ్లాయి. మీనాక్షి నటరాజన్ ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జిగా నియమితులైన తరవాత.. నిర్వహించబోతున్న తొలి సమీక్ష సమావేశాలు కావడంతో వీటికి ప్రాధాన్యం ఏర్పడింది.అటు గాంధీభవన్‌కు చాలామంది నేతలు క్యూకడుతున్నారు. ఎమ్మెల్యేలు ఎన్నుకునే ఎమ్మెల్సీ ఎన్నికలకు నలుగురు అభ్యర్థులను ఈ నెల 10లోగా పార్టీ ప్రకటించాల్సి ఉంది. వీటికి సంబంధించి పెద్దసంఖ్యలో నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఇన్‌ఛార్జిని ప్రసన్నం చేసుకునేందుకు, తమ పనితీరును వివరిం చేందుకు నేతలు గాంధీభవన్ చుట్టూ తిరుగుతున్నారు.తెలంగాణ అసెంబ్లీ ఇటీవల ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపింది. ఆ మేరకు కాంగ్రెస్‌లో పదవుల భర్తీ ఉంటుందని నేతలు చెబుతున్నారు. ప్రధానంగా మాల, మాదిగ వర్గాల నేతలకు ఎమ్మెల్సీ టికెట్లు, నామినేటెడ్, మంత్రి పదవుల భర్తీలో ఎస్సీ వర్గీకరణ



ప్రకారం ప్రాధాన్యమిస్తారని ప్రచారం జరుగు తోంది. అటు తమకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని రెండు సామాజిక వర్గాల నేతలు డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం.మాల, మాదిగలకు సంబంధించి.. ఒక వర్గానికి అవకాశమిస్తే మరో వర్గానికి ప్రభుత్వ సలహాదారు లేదా రాబోయే మంత్రివర్గ విస్తరణలో సర్దుబాటు చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఇక బీసీలకు ఎమ్మెల్సీ టికెట్లలో రెండు ఇవ్వాలని ఈ వర్గాల నేతలు పట్టుబడుతున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక పూర్తయితే ఏయే వర్గాలకు అవకాశం ఇస్తారనేది తేలుతుంది.ఇటు మిగిలిన సామాజిక వర్గాలకు నామినేటెడ్, మంత్రివర్గ విస్తరణ, పీసీసీ రాష్ట్ర కార్యవర్గ పదవులు ఇస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. పీసీసీ రాష్ట్ర కార్యవర్గ కూర్పు కూడా ఈ నెల 20లోగా పూర్తవుతుందని నేతలు అంచనా వేస్తున్నారు. పార్టీ పరిస్థితులు, సమస్యలు, పరిష్కార మార్గాలపై ఆయా నేతలపై మీనాక్షి నటరాజన్ చర్చించనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడంతో స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటి నుంచే ఆమె ఫోకస్ చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమావేశాలు నిర్వహించనున్నారు. దీని తర్వాత జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కార్యకర్తలతో భేటీ కావాలని భావిస్తున్నట్లు గాంధీ వర్గాలు చెబుతున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామ స్థాయిలో జరగడంతో వాటిపై తొలుత దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం అయితే ఓటు బ్యాంక్ చెదిరిపోకుండా ఉంటుందన్నది హైకమాండ్ ఆదేశాలు. ఆ విధంగా ఆమె అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది.రాష్ట్ర ఇన్‌ఛార్జిగా నియమితులైన తర్వాత మీనాక్షి నిర్వహిస్తున్న ఫస్ట్ సమీక్ష సమావేశాలు ఇవే. నేతలు సైతం వీటికే ప్రాధాన్యం ఇస్తున్నారు. మరో ఐదు ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. పెద్ద సంఖ్యలో నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. కొత్త ఇన్‌ఛార్జిని ప్రసన్నం చేసుకునేందుకు నేతలు సైతం సిద్ధమవుతున్నవారు.దీని తర్వాత సామాజిక వర్గాలకు నామినేటెడ్, మంత్రివర్గ విస్తరణ, పీసీసీ రాష్ట్ర కార్యవర్గ పదవులు ఇస్తారనే వార్తలు లేకపోలేదు. పీసీసీ కార్యవర్గ కూర్పు ఈ నెల 20లోగా పూర్తి అవుతుందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నామినేటెడ్ పదవుల్లో పెండింగ్ లో ఉన్నవాటిని భర్తీ చేయడానికి జిల్లాలవారీగా ఈనెల 10లోగా అర్హులను గుర్తించాలని ఇప్పటికే ఆదేశాలు వెళ్లాయి. దీనిపై ఇన్‌ఛార్జి మంత్రులు ఆయా వివరాలు సేకరిస్తున్నారు. మొత్తానికి పార్టీ బలోపేతంపై చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు మీనాక్షి నటరాజన్.నామినేటెడ్ పదవుల్లో మిగిలిన వాటిని భర్తీ చేయడానికి జిల్లాల వారీగా ఈ నెల 10లోగా అర్హులను గుర్తించాలని.. ఇన్‌ఛార్జి మంత్రులకు పీసీసీ ఇప్పటికే ఆదేశాలు జారీచేసింది. వారు ఆ వివరాలు సేకరిస్తున్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన

**-పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

**సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు :**
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు. పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్, 2023 అమలు. సిద్దిపేట పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలు ఎన్సాన్ పల్లి తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, బాయ్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మరియు తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు రాజకీయ సామాజిక సాధనలో ముందు ఉండాలి

**కమాన్‌పూర్, తెలంగాణ ముచ్చట్లు :**
మహిళలు ఆర్థిక రాజకీయ సామాజిక సాధనలో ముందు ఉండాలి అని శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు జి జ్యోతి అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి వనజా రాణి అన్నారు. ఈ మేరకు రొంపి కుంట గ్రామంలో అంగన్వాడి టీచర్ గుమ్మడి శారద ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముందస్తు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్యోతి మరియు వనజారాణిలు ముఖ్యఅతిథిగా హాజరై బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఒకటే రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకోవడం జరుగుతుంది. అలాగే ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం గా పిలిచేవారు అని పేర్కొన్నారు. ప్రాంతాల్లో ఈ ఆచరణ మహిళలకు గౌరవం గుర్తింపునిస్తుందని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ సామాజిక హక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుకోవడం జరుగుతుంది. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, రజియా, రాజమణి, సంధ్య, సుల్తానా, సృజన, అనిత, రమ, శారద తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ గార్బేజీల వద్ద వాయిస్ అసిస్టెన్స్ కెమెరా

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
నాగార్జున హీరోగా ఆ మధ్య వచ్చిన సూపర్ సినిమాలో బ్రహ్మానందం దగ్గర అబద్ధాలు కనిపెట్టే మిషన్ ఉంటుంది. అలీని ఓ కేసులో బ్రహ్మానందం ప్రశ్నలు అడుగుతుంటాడు. ఆ సమయంలో అలీ అబద్ధం చెప్పిన ప్రతిసారి మిషన్ అరుస్తుంది. ఇలాగే, మనం రోడ్లపై చెత్త వేసిన ప్రతిసారి మిషన్ అరిస్తే ఎలా ఉంటుంది?రోడ్లపై చెత్త వేయొద్దని జీహెచ్ఎంసీ ఎంతగా చెబుతున్నా చాలా మంది వినిపించుకోరు. బస్సుల్లో నుంచి వెళ్తూ కొందరు కిటిల్లో నుంచే పేపర్లు పడేస్తారు. రోడ్డుపక్కన దుకాణంలో కొనుక్కుని తిని రోడ్డుపైనే అందుకు సంబంధించిన చెత్తను పడేస్తుం టారు. బైకుపై వెళ్తూ రోడ్డుపైనే చెత్తను పడేస్తూ వెళ్తుంటారు కొందరు. ఇంట్లోని చెత్తను మోసుకొచ్చి ఎక్కడపడితే అక్కడ పడేస్తుంటారు. ఇటువంటి వారందరినీ పసిగట్టి ఓ మిషన్ అరిస్తే ఎలా ఉంటుం దన్న ఆలోచన జీహెచ్ఎంసీ అధికారులకు కూడా వచ్చింది. అంతేకాదు, రోడ్డు మీద చెత్త వేస్తే కిస్సిక్ మంటూ ఫొటో కూడా తీస్తుంది ఈ మిషన్. దీన్ని హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేశారు. అక్కడి ఓపెన్ గార్బేజీల వద్ద వాయిస్ అసిస్టెన్స్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇది విజయవంతమైతే మరిన్ని ప్రాంతాల్లోనూ ఈ వాయిస్ అసిస్టెన్స్‌ను ఏర్పాట్లు చేయనున్నారు. బంజారా హిల్స్‌లో ఓపెన్ గార్బేజీల వద్ద ఏర్పాటు చేసిన వాయిస్ అసిస్టెన్స్ కెమెరా ఎవరైనా చెత్త వేసేందుకు వస్తే ఫొటో తీస్తోంది. బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఎన్బీటీనగర్ లో ఓపెన్ గార్బేజీ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన వాయిస్ అసిస్టెన్స్ కెమెరా సెన్సార్.. ఎవరైనా చెత్త వేస్తే వారిని గుర్తిస్తోంది. అనంతరం వాయిస్ కంట్రోల్‌కు అది సందేశం పంపుతుంది.ఆ వెంటనే అక్కడ చెత్త వేయకూడదని తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో మైకు అరుస్తుంది. ఈ ప్రయోగం ద్వారా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసేవారి సంఖ్య తగ్గుతుందని అధికారులు అంటున్నారు. ఇక్కడ చేస్తున్న ఈ ప్రయోగం విజయవంతమైతే జూబ్లీ హిల్స్ సర్కిల్ 18లో కూడా వీటిని ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం పలు ప్రాంతాల్లో వాయిస్ అసిస్టెన్స్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే వెంటనే స్థానిక ఎస్ఎఫ్ఎ, చెత్తను సేకరించే ఆటో రిక్షా కార్మికుడికి కూడా సందేశంతో పాటు వీడియో, ఫొటో వెళ్తాయని అంటు న్నారు. చెత్త వేస్తున్న వారిని దీని ద్వారా గుర్తించి ఇటువంటి పనులు చేయకూడదని చెబుతారని అన్నారు. మరోవైపు, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) డంపర్‌బిన్లలో చెత్త దాదాపు 75 శాతం నిండగానే అలర్ట్ చేసేలా ఆధుని క డంపర్‌బిన్లను అందుబాటులోకి తీసుకొస్తోం ది. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే విధించే పెనాల్టీలకు ఇకపై ఈ చలాన్‌లను జారీ చేయనుంది. అలాగే, యూపీఐ చెల్లింపుల ద్వారానే ఆ జరిమానాలకు స్వీకరించనుంది.

## ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాలను పరిశీలన

**సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు :**
ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మొదటి పేపర్ పరీక్ష సిద్దిపేట జిల్లా కేంద్రం లోని ప్రగతి జూనియర్ కాలేజ్, న్యూ జనరేషన్ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఏ పరీక్ష కేంద్రాల్లో ఎంతమంది విద్యార్థులు గైర్హాజరైనారు, సమయానికి పరీక్ష కేంద్రానికి పరీక్ష క్వశ్చన్ పేపర్లు చేరుకున్నాయా, పరీక్ష కేంద్రాల్లో ఇంకేమైనా వసతులు అవసర మో తెలుసుకొని విద్యార్థులు పరీక్ష ప్రశాంతంగా మరియు సౌకర్యవంతంగా రాసేందుకు గాలి, వెలుతురు సరిగా ఉండేలా చూడాలన్నారు.

అలాగే అంద దివ్యాంగులు ప్రత్యేక సహాయకుల ద్వారా పరీక్ష రాసేందుకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లకు సూచించారు. ఎండలు అధికంగా ఉన్నందున ప్రతి పరీక్ష కేంద్రం వద్ద చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట విద్యాధికారి రవీందర్ రెడ్డి ఉన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం కరపత్రం విడుదల

**నిర్మల్, తెలంగాణ ముచ్చట్లు :**
మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఖానాపూర్ మండలంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకులు భాను బేగం అదిలాబాద్ జిల్లా నాయకురాలు రమ్య కళ ఆధ్వర్యంలో 115వ కరపత్రంను ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ . సుదాకార్ ,కార్యదర్శి కర్నాటి మల్లేష్‌లు ముఖ్య అతిధులుగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా సుదాకార్ మాట్లాడుతూ శ్రామిక మహిళల పోరాటానికి చిహ్నం. అంతర్జాతీయ మహిళా దినోత్సవ మన్నారు.వందల ఏళ్ల కిందటే పని గంటలను తగ్గించాలని తాము అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులను తామే మార్చుకోవడం కోసం మహిళలు వీధుల్లోకి వచ్చి కదం తొక్కిన రోజుకు గుర్తుగా మహిళా దినత్సోవం రూపొందించిందన్నారు. ఆ పోరాటాల స్పూర్తిని మరోసారి గుర్తు చేసుకుంటూ దేదీప్యమానమైన భవిష్యత్తు కోసం మహిళా సమాజం అడుగులు వేయడం కోసం సూర్తినికి పొందే రోజుగా దీన్ని నిర్వహించుకోవాల్సి ఉంటుంది. అయితే నేడు దురదృష్టవశాత్తు మహిళా దినోత్సవం అందించిన స్పూర్తి క్రమంగా కనుమరు గవుతున్నది. ఏ లక్ష్యం కోసం పోరు జరిగిందో, దేని కోసం పోరాటం జరగాలో అనే అంశాల కనీస ప్రస్తావన లేకుండా మహిళా దినోత్సవాల నిర్వహణ ఒక తంతుగా మారుతున్న పరిస్థితులు మార్చేసి మహిళలకు అందవలసిన స్పూర్తిని, వారికి చూపించాల్సిన నవయుగాన్ని కనుమరుగు చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో సోషలిస్టు సమాజం వ్యవస్థాపకుడు కామ్రేడ్ లెనిన్ మహాశయుడు మహిళల సాధికారత గురించి చేసిన వ్యాఖ్యలను ఒక సారి గుర్తు చేసుకోవలసి ఉన్నది. మహిళా సమాజంలో నూతన వెలుగులు నిండాలంటే స్త్రీలను వంటిల్లు అనే జీవరహిత వాతావరణం నుంచి బయటకు తెచ్చి సామాజిక కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడం, రాజకీయాల్లోకి తీసుకుని రావడం చాలా ముఖ్యమన్న ఆలోచనలు విప్లవాత్మకమైనవి. “వంట గదికి పరిమితంగా చూడబడుతున్న మహిళలను అక్కడి నుంచి విముక్తం చేయకపోతే వారికి నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు, సమానత్వాలు సాధ్యం కావనేది లెనిన్ ప్రతిపాదన. ప్రతి వంటకత్తె ఒక రాజకీయ వేత్త కావాలి అనే లోతైన అంశాలతో లెనిన్ అనేక ప్రసంగాలు, వ్యాసాలు కూడా రాశారు. ఇక్కడ మహిళలు రాజకీయ వేత్త కావాలి అంటే కేవలం పదవులు పొందడం కాదు, పదవుల కోసం ఉద్యమాలు నిర్వహించడమూ కాదు. ‘సరైన రాజకీయ, ఆర్థిక, తాత్విక తుర్పుధాలును అలువల్చు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఖానాపూర్ మండల అధ్యక్షులు పసుపుల మీన అమ్ముల కవిత ,ఎర్రన్న శిరీష ,పసుపుల మీనా,అరుణ ,అందుర్తి నర్సు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా తహసీల్దార్ కార్యాలయం..!

**యాదాద్రి, తెలంగాణముచ్చట్లు :**
గుండాల తహసీల్దార్ కార్యాలయం అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా మారింది. గుండాల మండలంలోని నూనెగూడెం గ్రామానికి చెందిన కప్పరి రామకిష్టయ్య 2017లో మరణించాడు. ఆయన పేరున గుండాల రెవెన్యూ పరిధిలోని సర్వే నెం. 450లో 0.08 గుంటలు, 451లో 0.15, 452 లలో 0.08 గుంటల భూమి ఉన్నది. రామకిష్టయ్యకు సత్యనారాయణ, కృష్ణారెడ్డి, ఇందిరమ్మ వారసులుగా ఉన్నారు. సదరు భూమిని వారసులకు తెలియకుండా.. నూనెగూడెం గ్రామానికి చెందిన “మలిపెద్ది రజిత” తానే వారసురాలినని.. 0.31గుంటల భూమిని 2022లో రెవెన్యూ అధికారులతో కలిసి ఫౌతి విరాసత్ చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రామకిష్టయ్య వారసులు.. తహసీల్దార్ కార్యాలయంలో 2023 జనవరి 29న రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా వారు పట్టించుకోలేదు. ఫౌతి జరిగినట్లు తమకు నిజ ప్రతులు ఇవ్వాలని కోరినా ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కప్పరి రామకిష్టయ్య నుంచి మలిపెద్ది రజితకు ఫౌతి జరిగిన తర్వాత ఆమె నుంచి మలిపెద్ది సంజీవరెడ్డికి 0.08 గుంటలు, గందె నర్సయ్యకు 0.08 గుంటలు సేల్ డీడ్ ద్వారా విక్రయించారు. సంజీవరెడ్డి 0.08 గుంటల భూమిని తిరిగి తూనం రమేశ్ కు విక్రయించారని బాధితులు ఈసీలు చూపుతూ తమకు న్యాయం చేయాలని గుండాల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఈ విషయంపై డిప్యూటీ తహసీల్దార్ నీలిమను వివరణ కోరగా.. తహసీల్దార్ జలకుమారి సెలవులో ఉన్నారని, ఫౌతి విషయం తనకు సోమవారం తెలిసిందని అన్నారు. ఉన్నతాధికారులను సంప్రదించి రెండు రోజుల్లో డాక్యుమెంట్ వివరాలు అందజేస్తామని, పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తామని చెప్పారు. కాగా, గుండాల రెవెన్యూ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారిందని, మారుమూల మండలంపై జిల్లా అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. కొద్దిరోజుల కిందట ఇలాంటి ఘటనలోనే ఎన్ని ఎకరాల భూమి ఇతరులకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన విషయంలో తహసిల్దార్ జల కుమారి ని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఆమె మరో అవినీతి వ్యవహారం తాజాగా బయటపడింది..

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్.

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

ఛాంపియన్స్ ట్రోఫీలో మరో రసవత్తర పోరుకు రంగం సిద్ధమైంది. మరో కీలక సెమీస్ మ్యాచ్ ప్రారంభమైంది. లాహోర్ వేదికగా దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య సెమీస్ పోరు ప్రారంభమైంది. టాస్ గెలిచిన న్యూజిలాండ్ కెప్టెన్ శాంట్నర్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఆదివారం దుబాయ్ వేదికగా జరగబోయే ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియాతో తలపడబోతోంది. తిరుగులేని బ్యాటింగ్, అద్భుతమైన ఫీల్డింగ్, అదిరే బౌలింగ్‌తో రెండు జట్లూ సమతూకంతో ఉన్నాయి లీగ్ దశలో న్యూజిలాండ్ జట్టు రెండు విజయాలు, ఒక ఓటమితో గ్రూప్-ఏలో రెండు స్థానంలో నిలిచింది. ఇక, రెండు విజయాలు, ఒక మ్యాచ్ రద్దు కారణంగా ఐదు పాయింట్లతో గ్రూప్-బిలో దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా తరఫున వాండర్ డసెన్, మార్క్రమ్, రబాడా, కేశమ్ మహారాజ్ కీలకం కానున్నారు. న్యూజిలాండ్ తరఫున కేన్ విలియమ్సన్, శాంట్నర్, రచిన్, ఫిలిప్స్ మంచి ఫామ్‌లో ఉన్నారు. కాగా, ఛాంపియన్స్ ట్రోఫీని 1998లో దక్షిణాఫ్రికా, 2000లో న్యూజిలాండ్ సొంతం చేసుకున్నాయి.

న్యూజిలాండ్: విల్ యంగ్, రచిన్, కేన్ విలియమ్సన్, డారెల్ మిచెల్, టామ్ లేథమ్, గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ బ్రేస్‌వెల్, మిచెల్ శాంట్నర్, మ్యాట్ హెన్నీ, కేల్ జేమీసన్, విలయమ్ ఓరూర్కీ

దక్షిణాఫ్రికా: రికెల్‌టన్, బవుమా, వాండర్ డసెన్, క్లాసెన్, డేవిడ్ మిల్లర్, మార్క్రమ్, ముల్డర్, యాన్సెన్, రబాడా, కేశమ్ మహారాజ్, ఎంగిడి





# వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన స్టీవ్ స్మిత్

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్.. వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ క్షణం నుంచి వన్డే క్రికెట్ నుంచి విరమణ తీసుకుంటున్నట్లు చెప్పాడు. తాజాగా జరుగుతున్న చాంపియన్స్ ట్రోఫీలో.. ఆస్ట్రేలియా జట్టు సారధిగా బాధ్యతలు నిర్వర్తించాడు. అయితే మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓటమి పాలైంది. దీంతో 35 ఏళ్ల స్మిత్.. వన్డేల నుంచి తప్పుకుంటున్నట్లు చెప్పాడు. స్టీవ్ స్మిత్ తన కెరీర్‌లో 170 వన్డేలు ఆడాడు. వాటిల్లో 5800 రన్స్ చేశాడు. దీంట్లో 12 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.ప్యాట్ కమ్మిన్స్ గైర్హాజరీలో చాంపియన్స్ ట్రోఫీ కోసం స్టీవ్ స్మిత్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. తన వన్డే జర్నీ అద్భుతంగా సాగిందని, ప్రతి క్షణాన్ని ప్రేమించినట్లు స్మిత్ తెలిపాడు. తన క్రికెట్ కెరీర్‌లో ఎన్నో అద్భుత క్షణాలు ఉన్నాయని, మధుర స్మృతులు, జ్ఞాపకాలు ఉన్నాయని, రెండు ప్రపంచ కప్‌లు గెలవడం సంతోషంగా ఉందని, తనతో ఎంతో మంది జట్టు సభ్యుల్ని కెరీర్‌ను పంచుకున్నట్లు స్మిత్ తన ప్రకటనలో తెలిపాడు.2027 వరల్డ్‌కప్ కోసం ఆస్ట్రేలియా జట్టు సమాయత్తం కావాల్సిన తరుణం ఆసన్నమైందని స్మిత్ పేర్కొన్నాడు. టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నానని, వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో ఆడేందుకు ఆసక్తిగా ఉన్నానని, వెస్టిండీస్, ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లోనూ పాల్గొనున్నట్లు చెప్పాడు. ఆస్ట్రేలియా తరపున వన్డేల్లో అత్యధిక రన్స్ చేసిన క్రికెటర్లలో స్టీవ్ స్మిత్ 12వ బ్యాటర్‌గా నిలిచాడు. 2015 నుంచి 2025 వరకు ఆస్ట్రేలియాకు 64 మ్యాచుల్లో సారధిగా చేశాడు.

# మొన్న రోహిత్‌పై బాడీ షేమింగ్ కామెంట్స్..



**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

దుబాయ్ వేదికగా మంగళవారం జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీస్‌లో ఆస్ట్రేలియాపై టీమ్ ఇండియా ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆసీస్‌ను 4 వికెట్ల తేడాతో రోహిత్ సేన మట్టికరిపించింది. కంగారూలు నిర్దేశించిన 265 పరుగుల ఛేదనను రోహిత్ సేన 48.1 ఓవర్లలో పూర్తిచేసి ఈ టోర్నీలో వరుసగా మూడోసారి ఫైనల్ చేరింది. భారత జట్టు సాధించిన ఈ అద్భుత విజయం పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు భారత జట్టుకు అభినందనలు తెలుపుతున్నారు.ఇదే సందర్భంలో ఇటీవలే భారత కెప్టెన్ రోహిత్ శర్మపై బాడీ షేమింగ్ కామెంట్స్‌తో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న కాంగ్రెస్ అధికార ప్రతినిధి షమా మహమ్మద్‌కూడా టీమ్ ఇండియా విజయం పట్ల స్పందించారు. ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై అద్భుత విజయం సాధించిన భారత జట్టుకు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.'ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై అద్భుతమైన విజయం సాధించిన టీమ్ ఇండియాకు అభినందనలు. కీలక మ్యాచ్‌లో 84 పరుగులు సాధించడంతో పాటు ఐసీసీ నాకౌట్ టోర్నమెంట్లలో వెయ్యి రన్స్ చేసిన మొదటి ఆటగాడిగా నిలిచిన విరాట్ కోహ్లీకి ప్రత్యేక అభినందనలు' అని షమా ట్వీట్ చేశారు. అంతేకాకుండా 'రోహిత్ శర్మ నాయకత్వంలో ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించడం నాకు చాలా సంతోషంగా ఉంది. 84 పరుగులు చేసిన విరాట్ కోహ్లీకి ప్రత్యేక అభినందనలు. ఫైనల్ కోసం చాలా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అంటూ షమా మీడియాతో అన్నారు.రోహిత్‌శర్మపై షహా మహ్మద్ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్ రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. రోహిత్ లావుగా ఉన్నాడని, అతడు బరువు తగ్గాలంటూ బాడీషేమింగ్ కామెంట్స్ చేశారు. ఆమె చేసిన ట్వీట్‌పై రాజకీయ నాయకులు, మాజీ క్రికెటర్లు, నెటిజనులు భిన్నంగా స్పందించారు. షమా తన ట్వీట్‌లో 'రోహిత్ శర్మ క్రీడాకారుడిగా ఫిట్‌గా లేడు! అతడు బరువు తగ్గాలి. భారత క్రికెట్ జట్టులో గత సారథులతో పోల్చితే ఆకట్టుకోని కెప్టెన్ అతడే' అని రాసుకొచ్చింది.ఈ ట్వీట్ నెట్టింట కాసేపట్లోనే వైరల్ అయింది. షమా ట్వీట్‌పై తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగత రాయ్ స్పందిస్తూ 'గత కొన్నాళ్లుగా రోహిత్ ప్రదర్శన నాసిరకంగా ఉంది. ఇటీవల కాలంలో అతడు ఒక సెంచరీ తప్పితే మిగతా మ్యాచ్‌లలో రెండు, మూడు, నాలుగు పరుగులే చేసి ఔట్ అవుతున్నాడు. అతడు జట్టులో ఉండకూడదు. ఇతర ఆటగాళ్లు మెరుగైన ప్రదర్శన చేయడంతో భారత జట్టు గెలుస్తుంది తప్ప కెప్టెన్ పాత్ర ఏమీలేదు. షమా చెప్పింది అక్షరాలా నిజం'అని వ్యాఖ్యానించడం గమనార్హం.షమా వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ బండారి మాట్లాడుతూ.. 'ఈ వ్యాఖ్యలు సిగ్గుచేటు! భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌నూ వాళ్లు వదల్లేదు. రాజకీయాల్లో విఫలమైన వారి నాయకుడు రాహుల్ గాంధీని వాళ్లు క్రికెట్ ఆడాలని కోరుకుంటున్నారేమో' అని కౌంటర్ ఇచ్చాడు. షమా ట్వీట్ రాజకీయంగా దుమారం రేపడంతో కాంగ్రెస్ దిద్దుబాటు చర్యలకు దిగింది. ఎప్పటిలాగానే అది ఆమె వ్యక్తిగత అభిప్రాయమని, వాటికి పార్టీతో సంబంధం లేదని తెలిపింది. ఆ తర్వాత షమా తన ట్వీట్‌ను తొలగించింది.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్‌లో నిలిచిన టీమిండియా స్టార్స్



**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ తన హవా కొనసాగిస్తున్నాడు. తాజాగా ఐసీసీ విడుదల చేసిన వన్డే బ్యాటర్ ర్యాంకింగ్స్‌లో తన అగ్రస్థానాన్ని కాపాడుకున్నాడు. 791 పాయింట్లతో తొలి స్థానంలో నిలిచాడు. ఇక, తాజా ఛాంపియన్స్ ట్రోఫీలో పరుగుల ప్రవాహం సృష్టిస్తున్న విరాట్ కోహ్లీ నాలుగో స్థానానికి ఎగబాకాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఐదో స్థానంలో నిలిచాడు. అలాగే మంచి ఫామ్‌లో కొనసాగుతున్న శ్రేయస్ అయ్యర్ 8వ స్థానం దక్కించుకున్నాడు అలాగే ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా అగ్రస్థానంలో నిలిచింది. 122 రేటింగ్ పాయింట్లతో తొలి స్థానంలో ఉంది. ఆ తర్వాత ఆస్ట్రేలియా, పాకిస్తాన్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచాయి. అలాగే వన్డే బౌలర్ల జాబితాలో శ్రీలంక బౌలర్ తీక్షణ తొలి స్థానంలో నిలిచాడు. టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఒక్కడే టాప్ టెన్‌లో స్థానం సంపాదించాడు. అలాగే వన్డే ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అఫ్గానిస్తాన్‌కు చెందిన ఒమార్జీ తొలి స్థానం సంపాదించాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో టీమిండియాకు చెందిన రవీంద్ర జడేజాకు మాత్రమే టాప్ టెన్‌లో చోటు దక్కింది.ఇక, ఐసీసీ టీ-20 ర్యాంకింగ్స్‌లో కూడా టీమిండియానే అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ నిలిచాయి. ఇక, టీ-20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్ తొలి స్థానంలో ఉన్నాడు. టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మకు ఈ జాబితాలో రెండో స్థానం దక్కింది. అలాగే తిలక్ వర్మ (4వ స్థానం), సూర్య కుమార్ యాదవ్ (5వ స్థానం) కూడా టాప్ టెన్‌లో చోటు దక్కించుకున్నారు.



# సెమీస్‌లో దక్షిణాఫ్రికా ఓటమి..

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ప్రత్యర్థి ఎవరనేది తేలిపోయింది. మరోసారి భారత్, న్యూజిలాండ్ జట్లు దుబాయ్ వేదికగా పోటీపడి టైటిల్ వేట సాగించబోతున్నాయి. లాహోర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీస్ పోరులో న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ప్రత్యర్థి ఎవరనేది తేలిపోయింది. మరోసారి భారత్, న్యూజిలాండ్ జట్లు దుబాయ్ వేదికగా పోటీపడి టైటిల్ వేట సాగించబో తున్నాయి. లాహోర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీస్ పోరులో న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ భారీగా పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్ సెంచరీలతో కదం తొక్కడంతో న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 362 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర (101 బంతుల్లో 108), కేన్ విలియమ్సన్ (94 బంతుల్లో 102) బౌండరీలతో హోరెత్తించారు. పటిష్టమైన దక్షిణాఫ్రికా బౌలింగ్‌ను తుత్తునియలు చేశారు. వీరికి గ్లెన్ ఫిలిప్స్ (27 బంతుల్లో 49 నాటౌట్), డారెల్ మిచెల్ (37 బంతుల్లో 49) అద్భుత సహకారాన్ని అందించారు. దీంతో న్యూజిలాండ్ 362 పరుగులు చేసి న్యూజిలాండ్ ఎదుట భారీ లక్ష్యాన్ని ఉంచింది. దక్షిణాఫ్రికా బౌలర్లు అందరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఎంగిడి మూడు, రబాడా రెండు వికెట్లు పడగొట్టారు. ముల్డర్ ఒక వికెట్ తీశాడు. 363 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాకు ఛేజింగ్ చాలా కష్టంగా మారిపోయింది. సాధించాల్సిన రన్‌రేట్ ఎక్కువగా ఉండడంతో పాటు న్యూజిలాండ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో దక్షిణాఫ్రికా బ్యాటర్లు ఆరంభం నుంచే ఒత్తిడికి లొంగిపోయారు. డేవిడ్ మిల్లర్ (100 నాటౌట్) పోరాటం వృథా అయిపోయింది. టెంబా బవుమా (56), వాన్‌డెర్ డసెన్ (69) అర్ధ శతకాలు సాధించినా వేగంగా పరుగులు చేయలేకపోయారు. చివరకు దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 312 పరుగులు మాత్రమే చేసింది. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ శాంట్నర్ మూడు వికెట్లు పడగొట్టాడు. మ్యాట్ హెన్రీ, గ్లెన్ ఫిలిప్స్ రెండేసి వికెట్లు తీశారు. రచిన్ రవీంద్ర, బ్రేస్‌వెల్ ఒక్కో వికెట్ తీశారు.

# దక్షిణాఫ్రికా టార్గెట్ 363 పరుగులు..

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా రెండో సెమీస్‌లో దక్షిణాఫ్రికాకు న్యూజిలాండ్ 363 పరుగుల భారీ టార్గెట్‌ను నిర్దేశించింది. లాహోర్ నేషనల్ గడాఫీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 362 పరుగులు చేసింది. చాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. ఇదే టోర్నీలో ఇంగ్లాండ్‌పై ఐదు వికెట్ల నష్టానికి 356 పరుగులు చేసిన ఆస్ట్రేలియా రికార్డును న్యూజిలాండ్ అధిగమించింది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో దక్షిణాఫ్రికా ఫైనల్‌కు చేరాలంటే.. సరికొత్త చరిత్ర సృష్టించడంతో పాటు పాత రికార్డులన్నీ బద్దలు కొట్టాల్సిందే. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ జట్టు 48 పరుగుల వద్ద తొలి షాక్ తగిలింది. 21 పరుగులు చేసి విల్ యంగ్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్ రెండో వికెట్‌కు 164 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. రచిన్ రవీంద్ర (108), కేన్ విలియమ్స్ (102) సెంచరీలతో కదం తొక్కారు.రచిన్‌కి వన్డేల్లో ఐదో సెంచరీ కావడం విశేషం. 101 బంతుల్లో 13 ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 108 పరుగులు చేశాడు. విలియమ్సన్ వన్డేల్లో 15వ సెంచరీని పూర్తి చేవాడు. 94 బంతుల్లో 10 ఫోర్లు, రెండు సిక్సర్ల సహాయంతో 102 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఆ వీరిద్దరు అవుట్ అయ్యాక టామ్ లాథమ్ నాలుగు పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. అయితే, డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ బెస్ట్ భాగస్వామ్యం నెలకొల్పి జట్టు స్కోరును 300 దాటించారు. మిచెల్ తృటిలో అర్ధ సెంచరీకి దూరమ్యాడు. కేవలం 37 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 49 పరుగులు చేసి అవుటయ్యాడు. అదే సమయంలో, మైఖేల్ బ్రేస్‌వెల్ 12 బంతుల్లో 16 పరుగులు చేశాడు. ఫిలిప్స్ చివరి వరకు ఆడి 27 బంతుల్లో ఆరు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 49 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. కెప్టెన్ మిచెల్ సాంట్నర్ రెండు పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దక్షిణాఫ్రికా తరఫున లుంగీ ఎంగిడీ మూడు వికెట్లు పడగొట్టగా, కగిసో రబాడా రెండు, వియాన్ ముల్డర్ ఒక వికెట్ దక్కింది.



# టేబుల్ టెన్నిస్ ప్లేయర్ శరత్ కమల్ సంచలన నిర్ణయం



**చెన్నై, తెలంగాణ ముచ్చట్లు :**

టేబుల్ టెన్నిస్ ఆటగాడు ఏ శరత్ కమల్.. తన అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలకనున్నారు. చెన్నైలో ఈ నెల చివరలో జరగనున్న వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీనే చివరిదని ప్రకటించాడు. ప్రొఫెషనల్ అథ్లెట్‌గా చివరి టోర్నమెంట్ ఆడనున్నట్లు శరత్ కమల్ తెలిపాడు. సుమారు రెండు దశాబ్దాల పాటు టేబుల్ టెన్నిస్ క్రీడలో.. టాప్ ఇండియన్ ప్లేయర్‌గా శరత్ కమల్ తన ప్రస్థానాన్ని కొనసాగించాడు. చెన్నైలో మార్చి 25 నుంచి 30వ తేదీ వరకు వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీ జరగనున్నది.నా తొలి అంతర్జాతీయ టోర్నీని చెన్నైలోనే ఆడానని, ఇక నా చివరి అంతర్జాతీయ టోర్నీని కూడా చెన్నైలో ఆడనున్నట్లు శరత్ కమల్ చెప్పాడు. ఇదే తన చివరి ప్రొఫెషనల్ టోర్నీ అని 42 ఏళ్ల టీటీ ప్లేయర్ స్పష్టం చేశాడు.


కామన్‌వెల్త్ క్రీడల్లో శరత్ కమల్ ఆరు బంగారు పతకాలు గెలిచాడు. ఇక ఏషియన్ గేమ్స్‌లో రెండు సార్లు కాంస్య పతకాలు సొంతం చేసుకున్నాడు. గత ఏడాది పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లోనూ శరత్ కమల్ పాల్గొన్నాడు. అతను అయిదు సార్లు ఒలింపిక్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు.కామన్‌వెల్త్ గేమ్స్, ఏషియన్ గేమ్స్‌లో సాధించిన పతకాలు తన వద్ద ఉన్నాయని, కానీ ఒలింపిక్ మెడల్ లేదన్నాడు. టేబుల్ టెన్నిస్ కెరీర్‌ను ఎంచుకున్న యువత రాబోయే కాలంలో ఒలింపిక్ మెడల్ గెలువాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వరల్డ్ ర్యాంకింగ్స్‌లో శరత్ కమల్ 42వ స్థానంలో ఉన్నాడు. ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ప్రకారం భారత్‌లో హయ్యెస్ట్ ర్యాంక్ ప్లేయర్ శరత్ కమలే.

# ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ బ్యాక్ టూ బ్యాక్ మూవీస్

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
బన్నీ బాక్సాఫీస్‌ను మరోసారి బ్లాస్ట్ చేసేందుకు రెడీ అవుతున్నాడా... అప్‌కమింగ్ మూవీని అంతకుమించి ఉండేలా చూసుకోబోతున్నాడా... తగ్గేదేలే అంటూ పాన్ ఇండియాను షేక్ చేసిన అల్లు వారాబ్బాయి.. ఈసారి పాన్ వరల్డ్‌ను తగలబెట్టేలా ఉన్నాడు. సిట్యూవేషన్స్ చూస్తుంటే ఏదో పెద్ద సెన్సేషనే ప్లాన్ చేసినట్టు కనిపిస్తున్నాడు. పుష్ప-2 సృష్టించిన సంచలనంతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్థాయి ఎక్కడికో వెళ్లిపోయింది. ఆ సినిమా కురిపించిన వసూళ్ళను చూసి పాన్ ఇండియా నివ్వెరపోయింది. దీంతో బన్నీ నెక్స్ట్ మూవీపైనే అందరి దృష్టి పడింది. ఈసారి మూవీ ఎవరితో.. ఎలాంటిదో అని ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. తదుపరి మూవీ ఎవరితో అన్నది తేలలేదు కానీ... బన్నీ చేస్తున్న కసరత్తు, అదే సమయంలో ఆయనతో లైనప్లో ఉన్న దర్శకుడు చేస్తున్న ప్రయత్నాలు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అవుతున్నాయి.అల్లు అర్జున్ లైన్ అప్‌లో రెండు మూవీస్ ఉన్నాయి. అందులో ఒకటి త్రివిక్రమ్‌ది కాగా.. మరొకటి కోలీవుడ్ డైరెక్టర్ అట్లీది. ఇప్పటికే అట్లీ మూవీ ప్రీ-ప్రొడక్షన్ పనుల్లో బిజీ అయినట్లు తెలుస్తోంది. ఇక బన్నీకి జోడీగా జాన్వీకపూర్ ని హీరోయిన్‌గా తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. మరోవైపు స్టోరీ డిమాండ్ మేరకు ఐదుగురు విదేశీ భామల్ని కూడా తీసుకుంటున్నారట. ప్రాజెక్ట్‌ని పాన్ వరల్డ్ కనెక్ట్‌కు చేసే యోచనలో భాగంగా ఈ బ్యూటీలకు ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలుస్తోంది. ఒక్క సినిమాకై ఐదుగురు బ్యూటీలా!? అని అందరూ ఆశ్చర్యపోతుంటే.. తాజాగా మరో న్యూస్ ఆసక్తిరేపుతోంది.అప్ కమింగ్ మూవీ కోసం ఇటీవలే బన్నీ విదేశాల్లో ట్రైనింగ్ తీసుకుని తిరిగివచ్చాడు. అయితే ఈ ట్రైనింగ్ అట్లీ సినిమాకా.. త్రివిక్రమ్ మూవీ కోసమా అనేది తెలియడం లేదు. ఇంటర్నల్ లీకుల ప్రకారం అయితే అట్లీ సినిమా కోసమే బన్నీ విదేశాలకు వెళ్లినట్లు తెలిసింది. బన్నీ ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకుని ఇంకాస్త డోస్ ఎక్కువగానే అట్లీ హై ఆక్టేన్ స్క్రిప్ట్ రాశాడట. బన్నీ జిమ్నాస్టిక్, మార్షల్ ఆర్ట్స్ తెలిసిన నటుడు. ఈ నేపథ్యంలో బన్నీ లో ఆ యాంగిల్ ని కూడా స్క్రిప్ట్ లో ఇన్ బిల్ట్ చేసినట్టుగా చెప్పుకుంటున్నారు. దానికి సంబంధించే విదేశాల్లో ఓ స్పెషల్ ట్రైనర్ వద్ద 30 రోజులు ట్రైనింగ్ ఇప్పించినట్లు తెలుస్తోంది. మరి అల్లు అర్జున్ చేసిన ఈ కసరత్తు దేనికోసమో తెలియాలంటే మరికొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే.



# అఖిల్ మూవీ ఎట్టకేలకు ఓటీటీలో...



**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
బాక్సాఫీస్ బరిలో వరస పరాజయాలను పొందిన అఖిల్ అక్కినేని ఇప్పుడు కాస్తంత సేద తీర్చుకుంటున్నాడు. పైగా ఈ యేడాది అతను పెళ్ళిపీటలెక్కబోతున్నాడు. ఇదిలా ఉంటే ఎన్నో ఆశలు పెట్టుకుని అఖిల్ చేసిన 'ఏజెంట్' మూవీ బాక్సాఫీస్ బరిలో చేదు ఫలితాన్ని అందించింది. అయితే ఈ గూఢచారి చిత్రం మేకింగ్ విషయంలో మాత్రం ఎక్కడా తగ్గలేదు. రికీ అనే టాలెంటెడ్ రా ఏజెంట్‌గా అఖిల్ ఇందులో నటించాడు. ఇందులో మలయాళ సీనియర్ స్టార్ హీరో మమ్ముట్టిరా చీఫ్ కల్నల్ మహాదేవ్‌గా నటించారు. అలానే మాజీరా ఏజెంట్ ధర్మ అలియాస్ గాడ్‌గా బాలీవుడ్ నటు డు డినో మోరియా యాక్ట్ చేశాడు. సాక్షి వైద్య హీరోయిన్ గా నటించిన ఈ సినిమాలో వరలక్ష్మీ శరత్ కుమార్, మురళీ శర్మ, డెంజిల్ స్మిత్, విక్రమ్ జీత్ విర్క్ కీలక పాత్రలు పోషించారు.
వక్కంతం వంశీ కథ ను అందించిన ఈ చిత్రాన్ని సురేందర్ రెడ్డి డైరెక్ట్ చేశారు. రామబ్రహ్మం సుంకర, అజయ్ సుంకర, పతి దీపారెడ్డి దీని నిర్మాతలు. సిని మా అయినా బాక్సాఫీస్ బరిలో పరాజయం పాలైతే... రెండు, మూడు వారాల్లోనే ఓటీటీలో స్ట్రీమింగ్ అయిపోతోంది. కానీ చిత్రంగా 'ఏజెంట్' ఓటీటీలో రావ డానికి ఏకంగా 685 రోజులు పడు తోంది. ఈ సినిమాను 20 23 ఏప్రిల్ 28న థియేటర్లలో విడు దల చేశారు. ఇంతకాలా నికి ఇది మార్చి 14న సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కాబోతోంది. అప్పుడు థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన అక్కినేని ఫ్యామిలీ అభిమా నులు ఓటీటీలో దీనిని చూడొచ్చు.

# డాన్సర్లతో మెగా సుప్రీం హీరో రచ్చ

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
పాన్ ఇండియా ట్రెండ్ మొదలయ్యాక.... మేకర్స్ మైండ్ సెట్ మారింది. రీచ్ లుక్ కోసం కోట్లు ఖర్చు పెడుతున్నారు. పైగా జిగేల్ మనే పాటల కోసం ఓ రేంజ్ లో ఖర్చు చేయడం ఇప్పుడు ట్రెండ్ గా మారిపోయింది. జనరల్ గా ఓ సినిమా పాట అంటే హీరో హీరోయిన్లు కాకుండా పది, పదిహేను, ఇరవై మంది డ్యాన్సర్లు ఉంటుంటారు. పోనీ కొన్నిసార్లు ఓ వంద మంది ఉండచ్చు. అయితే, ఇప్పుడు మెగా హీరో సాంగ్ కోసం ఏకంగా 1000 మంది డ్యాన్సర్లు రంగంలోకి దిగడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిందిమెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ 'సంబరాల ఏటిగట్టు' అంటూ ఓ డిఫరెంట్ మూవీతో పాన్ ఇండియా రేంజ్ లో సత్తా చాటేందుకు రెడీ అవుతున్నాడు. 1947 హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ మూవీ కోసం మేకోవర్ ను మార్చుకున్నాడు. దాదాపు 125 కోట్ల బడ్జెట్ తో నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. దాదాపు 65 శాతం షూటింగ్ జరుపుకున్న ఈ మూవీలో రామ్ - లక్ష్మణ్ కంపోజ్ చేసిన యాక్షన్ ఎపిసోడ్ నెవర్ బిఫోర్ అనేలా ఉండబోతుందట. తాజాగా మరో క్రేజీ న్యూస్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. మొన్నటి వరకు యాక్షన్ బాట పట్టిన సాయి దుర్గ తేజ్ ఇప్పుడు డ్యాన్సర్‌గా మారబోతున్నాడు. ప్రస్తుతం దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీలో ఒక లావిష్ సాంగ్ చిత్రీకరణ జరుగుతోంది. అయితే ఈ పాటలో ఏకంగా 1000 మంది డ్యాన్సర్లు పాల్గొనబోతు న్నారట. ఈ సాంగ్ సినిమాలో విజువల్ ట్రీట్‌గా నిలుస్తుందని చెబుతున్నారు. ఈ పాట చిత్రీకరణకు సంబంధించిన విశేషాలు, ఖర్చు చేసిన బడ్జెట్ వివరాలు ఫిల్మ్ నగర్ లో చర్చనీయాంశంగా మారింది. మొత్తానికి అటు యాక్షన్ పార్ట్‌తో ఇటు సాంగ్ షూట్ తో సినిమాకు కావాల్సినంత బజ్ క్రియేట్ అయింది. సెప్టెంబర్ 25 న విడుదల కానున్న ఈ మూవీ మరెన్ని వండర్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.



# కన్సీవ్ సమస్యతో సంతాన ప్రాప్తిరస్తు

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
అల్లు శిరీష్‌తో 'ఏబీసీడీ' చిత్రాన్ని, రాజ్ తరుణ్ తో 'అహ నా పెళ్ళంట' వెబ్ సీరిస్ ను రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి. అలానే 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ' చిత్రాలు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి. వీరిద్దరి కాంబోలో రూపుదిద్దుకుంటోంది 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీ. ఈ మూవీ టీజర్ ను తాజాగా సందీప్ రెడ్డి వంగా విడుదల చేశారు. ఇందులో అన్ని సీన్స్ తెగ నవ్వించాయని, మూవీ మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీని మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు.టీజర్ విషయానికి వస్తే, సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పనిచేసే హీరో విక్రాంత్ మీద వర్క్ ప్రెజర్ ఎక్కువే ఉంటుంది. సాఫ్ట్ వేర్ ఫీల్డ్ లో యూత్ లైఫ్‌కు విక్రాంత్ ఒక ఎగ్జాంపుల్‌గా కనిపిస్తాడు. అందమైన అమ్మాయి చాందినీ చౌదరిని ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. ఆమె తండ్రికి ఈ పెళ్లి ఏమాత్రం ఇష్టం ఉండదు. విక్రాంత్ స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండటం ఈ కొత్త జంట పేరెంట్స్ కాలేకపోతారు. స్పెర్మ్ కౌంట్ పెంచుకునేందుకు వైద్యుల సలహాలు, డైట్ ఫాలో అవుతూ వంద రోజుల్లో తన భార్యను ప్రెగ్నెంట్ చేయాలని ప్రయత్నాలు మొదలుపెడతాడు హీరో. ఈ ప్రయత్నంలో తను సక్సెస్ అయ్యాడా లేదా అనేది సినిమా కథని టీజర్ బట్టి అర్థమౌతుంది. విక్రాంత్, చాందినీ చౌదరి హీరోహీరోయిన్లుగా నటించిన ఈ సినిమాలో వెన్నెల కిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, శ్రీ లక్ష్మి, హర్షవర్ధన్, బిందు చంద్రమౌళి, జీవన్ కుమార్, సత్య కృష్ణ, తాగుబోతు రమేష్, అభయ్ బేతిగంటి, కిరీటి, అనీల్ గీల, సద్దాం తదితరులు కీలక పాత్రలు పోషించారు. సునీల్ కశ్యప్ ఈ చిత్రానికి సంగీతం అందించాడు.నిజానికి ఇలాంటి సమస్య నేపథ్యంలో గతంలో తెలుగులో కొన్ని సినిమాలు వచ్చాయి. వాటికి పెద్దంత ఆదరణ ప్రేక్షకుల నుండి లభించలేదు. మరి మరోసారి 'కన్సీవ్' సమస్యల నేపథ్యంలో వస్తున్న 'సంతాన ప్రాప్తిరస్తు'ను ఎలా రిసీవ్ చేసుకుంటారో చూడాలి.

# కమల్, అజిత్‌ను ఫాలో అవుతున్న నయన్!

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
ఒకప్పుడు నటీనటులకు తమకు పెద్దవారు ఇచ్చే బిరుదులను ఆదరంగా స్వీకరించి, గొప్పగా చెప్పుకునే వారు. ఆ తర్వాత అభిమానులు ప్రేమతో ఇచ్చే బిరుదులనూ స్వీకరించడం మొదలు పెట్టారు. కొందరైతే దర్శక నిర్మాతలకు సూచన చేసి మరీ బిరుదులను పొందిన వారూ ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం సినిమా రంగంలో సేవ చేసిన వారికి గుర్తింపుగా పద్మశ్రీ పురస్కారాలను ప్రకటిస్తూ ఉంటుంది. అయితే అది బిరుదు కాదనే విషయాన్ని స్పష్టం చేస్తుంది. సినిమా టైటిల్స్ కార్డుల్లో పేరు ముందు పద్మశ్రీ అనే పదాన్ని బిరుదులా ఉపయోగించడం నిషిద్ధం. కావాలనుకుంటే సదరు వ్యక్తి 'పద్మశ్రీ పురస్కార గ్రహీత' అని పేరు ముందు వేసుకోవచ్చు. అయితే... ప్రభుత్వం ఇచ్చే పద్మ పురస్కారాల కంటే... స్టార్ హీరోలకు, హీరోయిన్లకు, దర్శకులకు అభిమానులు, సినిమా ఇండస్ట్రీ వాళ్ళు ఇచ్చే బిరుదులంటే భలే ఇష్టం. ఎలాంటి సంకోచం లేకుండా ఆ బిరుదులను సినిమా టైటిల్స్ కార్డుల్లోనూ, మీడియాకు ఇచ్చే ప్రెస్ నోట్స్ లోనూ వాడేసుకుంటారు.ఇటీవల ఇలాంటి బిరుదల పట్ల, అభిమానులు తమ పేర్ల ముందు చేర్చుతున్న విశేషణాల పట్ల కొందరు నటీనటులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. తమను పేరుతో సంభోదిస్తే చాలని, ప్రత్యేకమైన బిరుదలను పెట్టవద్దని బహిరంగంగా అభిమానులను వేడుకుంటున్నారు. ప్రముఖ నటుడు, దర్శక నిర్మాత కమల్ హాసన్ ను కొంతకాలంగా ఉళగనాయకన్ అనే పేరుతో సంభోదిస్తున్నారు. అయితే... తనకు అలాంటి బిరుదులు తగిలించుకోవడం ఇష్టం లేదని కమల్ హాసన్ ఇటీవల స్పష్టం చేశారు. అలానే తమిళ స్టార్ హీరో అజిత్‌ను ఫ్యాన్స్ ప్రేమతో 'తల' అని పిలుస్తుంటారు. అజిత్ కూడా ఇటీవల అభిమానులకు ఓ ఓపెన్ లెటర్ రాసి... అతను అజిత్ అని పిలిస్తేచాలని అన్నారు.ఇప్పుడు అదే బాటలో లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా నడుస్తోంది. గత కొంతకాలంగా సౌతిండియన్ సూపర్ స్టార్ అనే పేరును నయన్ కు విశేషణంగా తగిలించారు. ఆమె ఇటీవల ఉత్తరాదిలోకీ అడుగుపెట్టి, అక్కడా 'జవాన్' సినిమాతో తన సత్తాను చాటింది. దాంతో ఉత్తరాది వారు సైతం నయన్‌ను 'లేడీ సూపర్ స్టార్' అనడం మొదలైంది. అయితే... తన పేరు ముందు ఇలాంటివేవీ ఇక మీద పెట్టవద్దని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. నయన్ అనే పేరే తన మనసుకు ఎంతో దగ్గరగా ఉంటుందని, అందువల్ల అదే పేరుతో తనను సంభోదించమని ఆమె కోరింది. 'రేపు ఎలా ఉంటుందో మనకు తెలియదు. కానీ అభిమానుల ప్రేమ నాకు ఎప్పుడూ ఉంటుందని భావిస్తున్నాను. వారికి వినోదం పంచడానికి నేను ఎల్లప్పుడూ కష్టపడుతూనే ఉంటాను. సినిమా అనేది మనందరినీ కలిపింది. దానిని అందరం కలిసి ఆస్వాదిద్దాం' అని నయన్ ఆ లేఖలో పేర్కొంది. ఇక సినిమాల విషయానికి వస్తే నయనతార 'ముక్కుత్తి అమ్మన్ -2, రక్కాయి మన్నన్గట్టి సిన్స్ 1960, టెస్ట్' తదితర ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in